నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 11, మే 2026 16 పేజీలు








## కొత్త జీపీలకు

# కొత్త పోస్టుల్లేవ్..!

### ఉపాధి హామీ కుంటుపాటు

580 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ..

గ్రామాల్లో ఉపాధి పనుల గందర గోళం

ఏడేళ్లైనా నియామకాల జాడలేదు..!

ఉమ్మడి నల్గొండలో ఉపాధి హామీ అస్తవ్యస్తం..!

సీనియర్ మెట్ల పర్య వేక్షణలోనే ఉపాధి పనులు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత తీవ్ర సంక్షోభంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు జరిగి ఏడేళ్లు పూర్తవుతున్నప్పటికీ అవసరమైన స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టక పోవడంతో గ్రామీణ ఉపాధి పనులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. పథకం అమలులో కీలక బాధ్యతలు నిర్వహించే ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు వందల సంఖ్యలో ఖాళీగా ఉండటంతో కూలీలకు పనుల పర్యవేక్షణ, హాజరు నమోదు, వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**కూలీలపై పనిభారం**

**1,202 మందితోనే**

**మొత్తం పనులు**

**కొత్త పంచాయతీలు**

**పెరిగినా.. ఫీల్డ్ సిబ్బంది**

**మాత్రం పెరగలేదు**

2లో




## ఇళ్ల గణనకు

# అంతా సిద్ధం

2లో

**పూర్తయిన స్వీయ గణన**

**సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం**

**నేటి నుండి జూన్ 9 వరకు**

**కొనసాగనున్న ఇళ్ళ గణన**

**సిబ్బందికి మూడు విడతల్లో పూర్తయిన**

**శిక్షణ.. పోర్టల్‌లో వివరాల నమోదు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) జన గణనకు సంబంధించి స్వీయ గణన పూర్తయింది. ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయ గణన మే 10వ తేదీతో ముగిసింది. 15 రోజులపాటు కొనసాగిన స్వీయ గణనలో కొందరు ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకున్నారు. 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను నమోదు చేశారు. ఇక స్వీయ గణన ముగియడంతో ఇళ్ళ గణన నేటి నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో గృహాల గణన చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం చేపట్టి మూడు విడతల్లో శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాలు అన్ని మండలాల్లో ముగిశాయి. నేడు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి వివరాలను నమోదు చేయనున్నారు.




2లో

పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీకి స్పాన్సర్ అవకాశం

క్యాన్స్ ఫీలింగ్ ఫెస్టివల్ పోస్టర్.

## ప్యారిస్‌లో పోచంపల్లి వస్త్రాల ప్రదర్శన

# ఇళ్ల గణనకు అంతా సిద్ధం

**పూర్తయిన స్వీయ గణన**

**సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం నేటి నుండి జూన్ 9 వరకు కొనసాగనున్న ఇళ్ళ గణన**

**సిబ్బందికి మూడు విడతల్లో పూర్తయిన శిక్షణ**

**పోర్టల్‌లో వివరాల నమోదు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) జన గణనకు సంబంధించి స్వీయ గణన పూర్తయింది. ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయ గణన మే 10వ తేదీతో ముగిసింది. 15 రోజులపాటు కొనసాగిన స్వీయ గణనలో కొందరు ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకున్నారు. 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను నమోదు చేశారు. ఇక స్వీయ గణన ముగియడంతో ఇళ్ళ గణన నేటి నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో గృహాల గణన చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకం చేపట్టి మూడు విడతల్లో శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాలు అన్ని మండలాల్లో ముగిశాయి. నేడు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి వివరాలను నమోదు చేయనున్నారు. స్వీయ గణన గురించి విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచారు. ఉద్యోగస్తులు, చదువుకున్న వారు స్వీయ గణనలో తమ వివరాలను నమోదు చేశారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లాలో 11 వేల మందికి పైగా తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు.ఇళ్ల గణనకు వచ్చే ఎన్యుమరేటర్లు స్వీయ గణనకు సంబంధించి వివరాలను కూడా పరిశీలించనున్నారు. స్వీయ గణనలో వివరాలను నమోదు చేసుకోని వారు నేటి నుంచి జరిగే గృహాల గణనలో ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు 869 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు 421 గ్రామాలు ఉన్నాయి. ఆయా జిల్లాలలో ఎన్యుమరేటర్ల, సూపర్వైజర్ల నియామకం పూర్తిచేసి శిక్షణ ఇచ్చి గణనకు సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లకు వెళ్లి ఇళ్ల లెక్కింపు చేయనున్నారు. నెల రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అనంతరం 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలను ప్రకటించనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సూర్యాపేట జిల్లాలో 3.60 లక్షల గృహాలు ఉన్నాయి. జనాభా 10,99,550 ఉంది. నేటి నుంచి సూర్యాపేట జిల్లాలో ప్రారంభమయ్యే గృహాల గణనకు 355 మంది సూపర్వైజర్ లను, 2,059 మంది ఎన్యుమరేటర్లను నియమించారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా బ్లాకులకు తగిన విధంగా సిబ్బందిని నియమించి లెక్కింపుకు సిద్ధం చేశారు. నేడు ప్రారంభమయ్యే గృహాల గణన జూన్ 9న ముగుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఎలా లెక్కించాలి పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. పూర్తిగా డిజిటల్ విధానంలో జనాభా వివరాలను సేకరిస్తారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా జన గణన చేసేలా సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. డిజిటల్ విధానంలో వివరాలను పోర్టల్ లో నమోదు చేసుకుంటారు. ఇది ఇలా ఉండగా స్వీయ గణన ఆన్లైన్ లో చేస్తే సమయం తక్కువ తీసుకుంటుంది. సిబ్బంది గృహాలకు వచ్చి 33 ప్రశ్నలకు సంబంధించి వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలంటే గంటకు పైగా సమయం తీసుకునే అవకాశం ఉంటుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం స్వీయ గణన చేసుకునే అవకాశం కల్పించింది. స్వీయ గణన చేసుకోవాలని ఎంత ప్రచారం చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో జరగలేదనేది సమాచారం. ఇంకా ఎంతోమంది వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంది. 2011లో జనాభా లెక్కలు జరిగాయి. 2021 లో జరగాల్సి ఉండగా కరోనా కారణంగా జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణకు శ్రీకారం చుట్టి 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలను ప్రకటించనున్నారు.




# కొత్త జీపీలకు కొత్త పోస్టుల్లేవ్..!

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో అధికారిక లెక్కల ప్రకారం మొత్తం 1,782 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు అవసరముండగా ప్రస్తుతం కేవలం 1,202 మంది మాత్రమే విధుల్లో కొనసాగుతున్నారు. అంటే 580 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామపంచాయతీల సంఖ్య భారీగా పెరిగినా, వాటికి అనుగుణంగా కొత్త నియామకాలు జరగకపోవడంతో ఒక్కో ఫీల్డ్ అసిస్టెంట్ రెండు నుంచి మూడు గ్రామపంచాయతీల పనులను పర్యవేక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పనుల అమలులో ఆలస్యాలు, మస్టర్ నమోదులో తప్పిదాలు, కొలతల ధృవీకరణలో జాప్యాలు, కూలీల వేతనాల చెల్లింపులో అంతరాయాలు ఏర్పడుతున్నాయని గ్రామీణ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుతో ఉపాధి హామీ పనుల పరిధి విస్తరించింది. చెరువుల పునరుద్ధరణ, ఫార్మ్‌పాండ్లు, పల్లె ప్రకృతి వనాలు, సామాజిక అటవీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కాలువల తవ్వకం, భూసంరక్షణ పనులు, మొక్కల సంరక్షణ వంటి వందలాది పనులు ప్రతి గ్రామంలో కొనసాగుతున్నాయి. ప్రతి పనికి కూలీల హాజరు నమోదు, మొబైల్ యాప్‌లో అప్‌లోడింగ్, జియోట్యాగింగ్, పనుల ఫోటోలు, కొలతలు, బిల్లుల సిద్ధం వంటి బాధ్యతలు ఫీల్డ్ అసిస్టెంట్లపైనే ఉంటాయి. కానీ సిబ్బంది కొరత కారణంగా పనుల పర్యవేక్షణలో తీవ్ర గందరగోళం నెలకొంది.

**అనేక గ్రామాల్లో సీనియర్ మేట్ల పర్యవేక్షణలోనే పనులు...**

నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం 679 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. దాదాపు 190 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అనేక మండలాల్లో ఒకే ఉద్యోగి రెండు జీపీలకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉదయం ఒక గ్రామంలో హాజరు నమోదు చేసి మధ్యాహ్నం మరో గ్రామంలో పనుల కొలతలు చేయాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. కొలతలు నమోదు ఆలస్యమైతే కూలీల వేతనాలు కూడా వాయిదా పడుతున్నాయి. దీంతో పనికి వచ్చిన కార్మికులు వారాల తరబడి డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సూర్యాపేట జిల్లాలో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. 486 గ్రామపంచాయతీలకు గాను కేవలం 258 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే విధుల్లో ఉన్నారు. అంటే సగానికి పైగా గ్రామపంచాయతీల్లో పూర్తి స్థాయి ఫీల్డ్ సిబ్బంది లేరు. జిల్లాలో 3.43 లక్షల జాబ్ కార్డుల ద్వారా సుమారు 19.85 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇంత పెద్ద స్థాయిలో పనులు జరుగుతున్నప్పటికీ ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో పనుల నిర్వహణ పూర్తిగా ఒత్తిడిలో సాగుతోంది. ఫేస్ అథెంటికేషన్, ఆన్‌లైన్ మస్టర్, జియోట్యాగింగ్, ఫోటో అప్‌లోడింగ్ వంటి డిజిటల్ విధానాలు అమల్లోకి రావడంతో పనిభారం మరింత పెరిగిందని అధికారులు పేర్కొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలకు గాను కేవలం 265 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తున్నారు. జిల్లాలో 1.18 లక్షల జాబ్ కార్డుల ద్వారా సుమారు 20.56 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. అయితే సిబ్బంది కొరతతో అనేక గ్రామాల్లో పనుల పర్యవేక్షణ దెబ్బతింటోంది. ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ మూడు గ్రామాల పనులు చూడాల్సి రావడంతో కూలీల హాజరు నమోదు నుంచి పనుల ధృవీకరణ వరకు ప్రతిదీ ఆలస్యమవుతోందని సమాచారం. పలుచోట్ల సీనియర్ ఫీల్డ్ అసిస్టెంట్లు అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిస్థలాల మధ్య తిరుగుతూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలుస్తోంది.

**ఫీల్డ్ అసిస్టెంట్లు పాత్రనే కీలకము...**

ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమైనది. గ్రామస్థాయిలో ఉపాధి పనుల అమలు మొత్తం వీరిపైనే ఆధారపడి ఉంటుంది. కూలీల హాజరు, పనుల కొలతలు, టెక్నికల్ అప్రూవల్స్, బిల్లుల ప్రాసెసింగ్, పనుల నాణ్యత పర్యవేక్షణ, మొబైల్ యాప్ ద్వారా రియల్‌టైమ్ సమాచారం నమోదు వంటి అన్ని బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ మస్టర్ విధానం, ఫేస్ రికగ్నిషన్ హాజరు, జియోట్యాగింగ్, ఆన్‌లైన్ అప్‌డేట్లతో పనిభారం రెట్టింపైంది. కానీ ఖాళీ పోస్టులు భర్తీ కాకపోవడంతో వ్యవస్థ కుదేలవుతోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అనేక గ్రామాల్లో కూలీలు పనులకు వచ్చినప్పటికీ హాజరు నమోదు సకాలంలో జరగకపోవడం, నెట్‌వర్క్ సమస్యలతో ఫోటోలు అప్‌లోడ్ కాకపోవడం, మస్టర్ క్లోజింగ్ ఆలస్యం కావడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో ఉపాధి పనుల డిమాండ్ పెరిగిన సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత మరింత స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని మండలాల్లో అధికారులు తాత్కాలికంగా సీనియర్ సిబ్బందిని అదనపు బాధ్యతలకు నియమించినప్పటికీ పూర్తి స్థాయి పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు తర్వాత అవసరాలకు అనుగుణంగా పోస్టుల భర్తీ చేపట్టాల్సి ఉన్నప్పటికీ సంవత్సరాలుగా నియామక ప్రక్రియ నిలిచిపోవడం గ్రామీణ ఉపాధి పథకంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న 580 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.






# ప్యారిస్‌లో పోచంపల్లి వస్త్రాల ప్రదర్శన

**పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీకి స్పాన్సర్ అవకాశం**

**క్యాన్స్ ఫీలింగ్ ఫెస్టివల్ పోస్టర్.**

**భూదాన్ పోచంపల్లి,మే10. ప్రభాతవార్త:** ప్యారిస్‌లో జరగనున్న క్యాన్స్ ఫిలిం ఫెస్టివల్ లో నిర్వహించనున్న ఫ్యాషన్ షోలో తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ గా నియమితులైన అయిన రష్మిక ఠాగూర్ పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలను ప్రదర్శించడం నేపథ్యంలో. పోచంపల్లి పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ మాస్టర్ వీవర్ తడక రమేష్ రూపొందించిన వస్త్రాలకు స్పాన్సర్ గా అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రూపొందించిన చేనేత ఇక్కత్ వస్త్రాలను అంతర్జాతీయ వేదికగా ప్రపంచమంతా తిలకించనున్న క్యాన్ ఫిలిం ఫెస్టివల్లో ప్రదర్శించడం చేనేత కళాకారులకు ఎంతో ఊరట కల్పిస్తుందని ఆయన అన్నారు. చేనే కళాకారుల రూపొందించిన వస్త్రాలను అంతర్జాతీయ వేదికల్లో ప్రదర్శించేందుకు అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు వీవర్ డెవలప్మెంట్ కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రదర్శనతో ఇక్కత్ మరింత పేరు రావడంతో పాటు కళాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# విద్యతో పాటు వినయం ముఖ్యం

**విద్యార్థులకు బాల్యం నుండే సంస్కారాన్ని అందించాలి**

**విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల దే ముఖ్య పా త్ర**

**ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ కొంగరి సాయి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా బాల్యం నుండే అలవాటు చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ కొంగరి సాయి కృష్ణ అన్నారు. సేవా భారతి, గీతా విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి పది రోజులపాటు నిర్వహించిన సంస్కార సాధన వర్గ ముగింపు సమావేశం ఆదివారం ఈత విద్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న సాయి కృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో తమ పిల్లలకు మంచి ర్యాంకులు రావాలి అనే తల్లిదండ్రులు ఉన్నారే తప్ప తమ పిల్లలు సంస్కారవంతంగా ఉండాలని కోరుకునేవారు తక్కువయ్యారన్నారు. ప్రాచీన కాలం లో చదువు కంటే సంస్కారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. పిల్లలకు మంచి సంస్కారాలను నేర్పే మొదటి గురువు తల్లి అని అన్నారు. ఒకప్పుడు ఒడి, బడి, గుడి సంస్కార కేంద్రాలుగా ఉండేవని ఇప్పుడు పిల్లలకు సంస్కారాలు అందించే కేంద్రాలు లేవన్నారు. అందుకోసమే ఆర్ఎస్ఎస్, సేవా భారతి, సరస్వతి విద్యాపీఠం లాంటి సంస్థలు నేటితరం పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలకు తల్లిదండ్రులను,పెద్దలను గౌరవించడం సేవాభావాన్ని పెంపొందించడం, దేశభక్తిని, క్రమశిక్షణను అలవాటు చేయడం ఈ సంస్కార సాధన శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాథుని శంకర్, నగర సంఘచాలక్ జిడిగే పురుషోత్తం పెదవెల్లి రాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వైద్య బాలమురళీకృష్ణ, మల్లేశం, గీతా విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ వార్త విలేకరును పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,

**ఆత్మకూర్ ఎం మే 10 ప్రభాత వార్త**

ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన వార్త సీనియర్ రిపోర్టర్ పొన్నగాని జహంగీర్ గౌడ్ ను ఇటీవల తల్లి అనారోగ్యంతో హాస్పిటల్ ల మృత్యువుతో చికిత్స పొందుతూ చనిపోయిన చంద్రకళ మరణించిన కుటుంబాన్ని ఆయన పరామర్శించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ,మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, నాయకులు పోతగాని మల్లేష్ ,భాస్కర్, సర్పంచ్ కౌకుంట్ల ఉపేందర్



రెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, జిల్లాల శేఖర్ రెడ్డి ,నోముల వెంకట్ రెడ్డి, యాదగిరి , పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డపై మరోసారి మోడీ గర్జన

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మార్క సతీష్.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభలో తెలంగాణకు రూ.9400 కోట్ల విలువైన నిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం రోడ్లు, రైల్వే, నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర పతకాలు గ్రామీణ ప్రాంతాలకుఅందుతున్నాయని, తెలంగాణలో అభివృద్ధిలోకి రావాలంటే డబల్ ఇంజన్ సర్కార్ కీలకమని సభలో నేతలన్నారు. ప్రధాన ప్రసంగానికి జై మోడీ నినాదాలతో సభను హోరెత్తించారు. అలాగే సభకు హాజరయ్యేందుకు మండలంలో ఉన్న పసర గ్రామం నుండి బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ,రుద్రారపు సురేష్,మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు, బైరి అశోక్,బూత్ అధ్యక్షులు అజ్మీర జీవిత, మంత్యనాయక్, నిడివోలు పాండు, శ్రీనివాస్ తదితరులు వెళ్లారు.

## మహిళలకు రక్షణ, గౌరవం కల్పించడమే మా లక్ష్యం

### మహిళల పట్ల గౌరవం చూపాలి..

### పసర ఎస్సై తాజుద్దీన్




**గోవిందరావుపేట ప్రభాత వార్త** ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా పసర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాజుద్దీన్ మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మహిళలకు రక్షణ గౌరవం కల్పించడమే మా లక్ష్యమని ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు. మహిళ పట్ల గౌరవం చూపాలని,అమ్మ లేకుంటే అంతా శూన్యం. సమాజంలోని ప్రతి స్త్రీలో అమ్మతత్వం ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవడం అంటే మీ మాతృమూర్తికి గౌరవం ఇచ్చినట్లేనని అన్నారు. సమాజ నిర్మాణంలో మాతృమూర్తులు పోషిస్తున్న పాత్రను కొని యాడారు. కుటుంబాన్ని, సమాజాన్ని తీర్చిద్దడంలో వారి కృషి మరువ లేనిదని చెప్పారు. ఒక బిడ్డను తీర్చిద్దడమే కాదు, మంచి పౌరుడిని తయారు చేయడంలో తల్లి పాత్ర అమోఘమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తల్లిని గౌరవించాలని, జీవితాంతం ఆమె ఋణం తీర్చుకోలేమని గుర్తుంచు కోవాలని సూచించారు. సమాజంలో మహిళలకు రక్షణ, గౌరవం కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని తెలిపారు.మహిళలపై జరిగే ఏ చిన్న నేరాన్నైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావాలంటే ఇంటి నుంచే మొదలు కావాలని, తల్లిదండ్రులే పిల్లలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.మాతృ దినోత్సవం కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజూ తల్లిని గౌరవించాలని కోరారు.సమాజంలోని మాతృ మూర్తులందరికీ తన తరపున, పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందేశం స్థానికుల్లో స్ఫూర్తిని నింపిందని మండల ప్రజలు అభినందించారు.

## మరిదిపై గొడ్డలితో దాడి చేసిన వదిన

**అడ్డగూడూరు, మే 10 (ప్రభాతవార్త):**



ఇంటి తగాదా విషయంలో వదిన మరిది పై గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తార్ సోదరుడైన యాకుబ్ కు ఇద్దరు భార్యలు ఉండగా, అతను కొంతకాలం క్రితం మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఆస్తి, ఇంటి విషయాలపై ఇద్దరు భార్యల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఇటీవల వారు గ్రామానికి వచ్చి ఆస్తి పంపకాలపై గొడవ జరిగింది. ఈ క్రమంలో సత్తార్ సోదరుడి మొదటి భార్యకు మద్దతుగా ఉన్నాడని అనుమానించిన సోదరుడి రెండో భార్య అభిభా, ఆమె కుమారుడుతో కలిసి సత్తార్‌పై గొడ్డలితో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో సత్తార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంజా సూర్య**

**గోవిందరావుపేట ప్రభాత వార్త** మండలంలోని కర్లపల్లి గ్రామంలో శనివారం



జరిగిన విషాద ఘటన గ్రామంలో విషాదఛాయలు నింపింది. గ్రామానికి చెందిన రసపుత్ రాజు చిన్న లేగదూడ ఆడుతూ ఆడుతూ ఇంటి ప్రక్కన ఉన్న బావిలో పడిపోయింది. లేగదూడను రక్షించేందుకు బావిలోకి దిగిన రాజు, ఆయన కుమారుడు పవన్ ఊపిరాడక మృతిచెందారు. ఆదివారం నాడు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క కుమారుడు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య మృతుల పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబానికి ప్రభుత్వం నుండి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, మహిపాల్ రెడ్డి, నేపాల్ రావు, మద్రి నరేష్, యూత్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నల్గొండ రూరల్, మే 10, ప్రభాత వార్త:**





కారు నిర్లక్ష్యంగా నడపడంతో జరిగి నరోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన జాల రామలింగయ్య (46) నల్లగొండలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా ఆదివారం సాయంత్రం సమయంలో మృతుడు రామలింగయ్య తన ఆటోలో నకిరేకల్ నుండి నల్లగొండకు వస్తుండగా చందనపల్లి వైన్స్ సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కారు డ్రైవర్ నిర్లక్షయంగా అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకనుండి వస్తున్న ఆటో అదుపుతప్పి కారును ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జాల రామ లింగయ్యకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. నల్లగొండ రూరల్ ఎస్సై దొంగరి సైదాబాబు సంఘటన స్థలానికి చెరుకుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**చిట్యాల రూరల్, మే, ప్రభాతవార్త :**



వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో చిట్యాల మండలం ఉరుమద్ల గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో శనివారం ప్రయాణికులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రంను గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షంతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మండుతున్న ఎండల్లో గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రజాసేవ భావంతో ముందుకొచ్చిన స్వామి గౌడ్‌కు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, నాయకులు పట్ల జనార్ధన్, గంగాపురం రాము, జనపాల శ్రీను, పాకాల దినేష్, మద్రి రమేష్, కురుపాటి లింగయ్య, పోలగోని నర్సింహ, గంగాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో ఆస్ట్రేలియా దేశస్తులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఆస్ట్రేలియా దేశానికి చెందిన క్రెగ్ జేయిన్స్, ఆప్రిరన్ పార్డీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# నాలుగు లేబర్ కోడులు దేశ కార్మిక వర్గానికి మరణగంట

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కార్మిక వ్యతిరేక కోడ్ల ప్రతులు దహనం



**మే 10, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:నాలుగు కార్మిక లేబర్ కోడ్లు దేశ కార్మిక వర్గానికి మరణగంట అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్ల నిబంధనలను నోటిపై చేసిన నేపథ్యంలో ఆదివారం సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని అశోక జంక్షన్ లో గెజిట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, లేబర్ కోడులను రద్దు చేయాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ. ఈ కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం 2020లోనే పార్లమెంటులో ఆమోదింపజేసిందని, దేశవ్యాప్తంగా జరిగిన భారీ నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ కార్మిక కోడ్లను అమలు చేయకుండా తాత్కాలికంగా విరమించుకుందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్లను అమలులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పుడు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఈ నిబంధనలను నోటిపై చేసిందని విమర్శించారు. ఈ లేబరకోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగు తున్న కార్మిక ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంలో భాగంగానే ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య.. మాట్లాడుతూ ఈ కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతాయని, ఈ కోడ్ల అమలుకు దేశ కార్మికులు అనుమతించబోరని స్పష్టం చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల సంక్షేమం కోసం కాదని, కార్పొరేట్ సంస్థలకు భారత కార్మిక వర్గం శ్రమను దోపిడీ చేసేందుకేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బరుపట్ల మహేష్, కోటేశ్వర్, యాస బాబు, మున్నంగి రఘు, ఎర్ర నరేష్, యాకుబ్, బొంకురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ఏప్రిల్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90 మెర్జ్ 1068/13 రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ నివేదిక సమర్పించారు. అనంతరం పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశానికి రాష్ట్ర గౌరవ సలహాదారులు ఎం.థామస్ రావు, పి. సుభాష్ , కత్తుల యాదయ్య, పద్మ రావు, బుద్ధ విశాల్ , సుద్దాల సురేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, రాష్ట్ర కోశాధికారి లాలయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి లలిత, తదితరులు ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి పూర్తి కమిటీని నియామకం చేస్తూ కొన్ని కీలక తీర్మానాలు చేయడం జరిగింది అని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ అన్నారు. తీర్మానాలలో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కు సంబంధించి సంఘానికి వ్యతిరేకమైనటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నటువంటి వారిని సంఘం యొక్క కార్యకలాపాల బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటన చేయడం జరిగింది, రాష్ట్ర కమిటీ లో సుమారుగా 30 మంది రాష్ట్ర కమిటీ కి సభ్యులను చేర్చుతూ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది అని అన్నారు. తక్షణ నిర్ణయంలో భాగంగా రాష్ట్ర చైర్మన్ గా మునిరాములు నాయక్ , డిప్యూటీ జనరల్ సెక్రటరి ( అడ్మినిస్ట్రేషన్ ) గా గడ్డం తిరుపతి, ముత్పూరి ఆనంద్ లు ఉపాధ్యక్షులుగా, కరికే సత్యనా రాయణ ల ను నియమిస్తూ పూర్వము ఉన్న రాష్ట్ర నాయకులను యధావిధిగా కొనసాగించాలని నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలను వెలువరుస్తామని రాష్ట్ర కమిటీ నిర్ణ యాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జోనల్ నాయకులు యు ఆర్ కృష్ణా, భాస్కర్, శేషయ్య, రీజినల్ అధ్యక్షులు, రీజియన్ కార్యదర్శి ల మరియు జోనల్ కమిటీల ఏకాభిప్రాయం తో రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నరసింహ, భాస్కర్, భట్టు స్వామి, కొమురయ్య, సివి రావు, రీజినల్ నాయకులు దొంత రాజయ్య, కొత్త నాగయ్య, ఖమ్మం నాగయ్య, ఆదిలాబాద్ భీమ్ రావు, మహబూబ్నగర్ నరసింహ, చంద్రయ్య, సికింద్రాబాద్, హైదరాబాద్ రీజియన్ నుండి జంగయ్య, రామచంద్రం, బాలేశ్వర్, విజయ్ కృష్ణ, వెంకటేష్, నరసింహ, నరసింహా రావు మరియు రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు అని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ అన్నారు

# తనయ చిల్డ్రన్స్ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మే10, (ప్రభాతవార్త ), సుబేదారి**



:హన్మకొండ జిల్లా కేంద్రంలోని జులైవాడ పోస్టల్ కాలనీలో ముస్లిం పిల్లలకు ఆదివారం సుబేదారి ఎక్సైజ్ కాలనీలో ఇటీవలే ప్రారంభమైన తనయ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రసజ్ఞ రెడ్డి 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రసజ్ఞ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయవద్దని సూచించారు. ప్రతీఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ రసజ్ఞ రెడ్డిని మత పెద్దలు మహిళలు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్స్ సిబ్బంది సమీరా, నిషత్,, అర్షా, మహీన్, అస్మా,పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని శుభకార్యాలలో పాల్గొన్న టిపిసిసి ఉపఅధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త మే 10హన్మకొండ,**



రాయపర్తి, పెద్దవంగర మండలాల్లో జరిగిన పలు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, గట్టికల్ గ్రామ సర్పంచ్ చెవ్వ కాశీనాథం, రెంటాల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి యూత్ ప్రెసిడెంట్ పీరని ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్పొరేటర్లను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన అరూరి.రమేష్

**కాజీపేట్ మండల్ మే10(ప్రభాతవార్త**



)వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ కార్పొరేటర్ లావుడ్య,రవి నాయక్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగా లసరోజన,కరుణాకర్ 55వ డివిజన్ కార్పొరేటర్,జక్కుల.రజిత,వెంకటేశ్వర్లు 56వ డివిజన్ కార్పొరేటర్, సిరంగి. సునీల్,64 వ డివిజన్ కార్పొరేటర్, అవాల.రాధికా రెడ్డి,65వ డివిజన్ కార్పొరేటర్,గూగులోతు.దివ్యరాణి రాజు నాయక్,కార్పొరేటర్లుగా ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల, విలీన గ్రామాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఎంతగానో కృషి చేశారని, రానున్న కాలంలో పదవితో సంబంధం లేకుండా ప్రజా సేవలో నిరంతరం కృషి చేయాలని, వారి కష్టసుఖాలలో ఎల్లప్పుడు భాగస్వామ్యమై ఉంటానని హామీ ఇచ్చారు.

# బీటీ-3 పత్తి విత్తనాలు వేయకుండా గ్రామాన్ని కాపాడుకుందాం..

## ...ఎంఏవో శ్రావణ కుమారి



**చింతపల్లి,మే10,ప్రభాతవార్త:**

ప్రభుత్వం అనుమతి లేని బిటి-3 పత్తి విత్తనాలురైతులు సాగుచేయకూడదని,ఇవి విషపూరితమేకాకుండా భూసారాన్ని క్షీ ణింపజేస్తాయని,వాటిని వేయకుండా ఊరును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేస్తూ. ప్రభుత్వం అనుమతిలేని బీటీ-3 పత్తి విత్తనాల సాగు చేయవద్దని,ఈ విత్తనాలు నిషేధితమైనవని,కొంతమంది వ్యక్తులు బీటీ-3 విత్తనాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని, కలుపు సమస్య ఉండదని రైతులను మభ్యపెట్టి,దొంగచాటుగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.రైతులు ఇలాంటి మోసపూరిత ప్రచారాన్ని నమ్మవద్దని బీటి 3 పత్తి విత్తనాలు అమ్మినవారు కొనుగోలు చేసిన రైతులుకూడా శిక్షకు అర్హులు అవుతారని అన్నారు.ప్రభుత్వ అనుమతిలేని విత్తనాలు వాడటంవల్ల పంటలో నష్టాలు కలగవచ్చని అన్నారు.అవసరానికి మించి రసాయనాల వినియోగంవల్ల రైతులు,వ్యవసాయ కూలీల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావంపడే అవకాశం ఉందని,పత్తి తీయడం,మందులు పిచికారీ చేసే సమయంలో చర్మదురద,అలర్జీలు,కాన్సర్ వంటి సమస్యలు రావచ్చన్నారు. కొంతమంది బీటీ-3 పత్తి విత్తనాలతో పాటు గ్లైఫోసెట్ వంటి కలుపు నివారణ మందులను అధికంగా సిఫార్సులకు విరుద్ధంగా వాడాలని ప్రోత్సహించే అవకాశం ఉందని,ఇలాంటి మందులను విచక్షణారహితంగా వాడటంవల్ల పంటకు నష్టం కలగే అవకాశం ఉందన్నారు.వ్యవసాయశాఖ సూచనలు లేకుండా ఎలాంటి కలుపు మందులు వాడకూడదని స్పష్టం చేశారు.రైతులు లూజ్‌గా అమ్మే పత్తి విత్తనాలు కొనుగోలు చేయవద్దని,నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్లవద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల విత్తనాలనే ఉపయోగించాలని,విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్ తప్పనిసరిగా తీసుకోవాలని,ఆ బిల్లును పంటకాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాని తెలిపారు.ఎవరైనా నిషేధిత విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే వ్యవసాయశాఖ అధికారులకుగాని,పోలీస్‌శాఖకుగాని సమాచారం ఇవ్వాలని కోరారు.మార్కెట్‌లో ఇప్పటికే ప్రభుత్వం అనుమతించిన అనేక రకాల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కాబట్టి రైతులు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి నష్టపోవద్దని సూచించారు.గ్రామంలోని ప్రతి రైతు సామూహిక బాధ్యతతో వ్యవహరించి,నిషేధిత బీటీ-3 విత్తనాలను ప్రోత్సహించకుండా గ్రామాన్ని కాపాడుకోవాలని శ్రావణ కుమారి కోరారు.

# మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలి

**మర్రిగూడ,మే10,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ బిచ్చు నాయక్,మారగొని సుధీర్ కుమార్ వట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రామావత్ ధర్మనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ప్రజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు,వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా కేంద్రానికి ప్రజలు వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలు,ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రం మర్రిగూడ ప్రజలకు చాలా దూరంగా ఉండటం వల్ల సమయం,డబ్బు రెండూ వృథా అవుతున్నాయని పేర్కొన్నారు.అయితే రంగారెడ్డి జిల్లా మాత్రం మర్రిగూడ మండలానికి భౌగోళికంగా చాలా దగ్గరగా ఉందని,ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందని నాయకులు తెలిపారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సహా అనేక ప్రభుత్వ కార్యాలయాలు మర్రిగూడ ప్రజలకు సులభంగా చేరుకునే దూరంలో ఉంటాయని అన్నారు.దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు త్వరగా అందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పనులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.మర్రిగూడ మండలం కూడా రంగారెడ్డి జిల్లాలో కలిస్తే రైతులు,భూమి యజమానులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని నాయకులు తెలిపారు.ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని తెలిపారు.మర్రిగూడ మండల ప్రజల భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయడం అత్యవసరమని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే అంశంపై త్వరలోనే ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక సంఘాల ప్రతినిధులు, మేధావులు,యువ నాయకులతో కలిసి ఒక భారీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.ఈ సమావేశంలో మర్రిగూడ మండల భవిష్యత్ అభివృద్ధి,ప్రజల సమస్యలు,ప్రభుత్వంపై తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "మర్రిగూడను రంగారెడ్డిలో కలపాలి", "మా మండలానికి అభివృద్ధి కావాలి", "యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను బలంగా వినిపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.



# సీఎం సహాయ నిధి పేదలకు భరోసా

**కోదాడ మే 10 ప్రభాత వార్త:**

నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అనంతగిరి మండలానికి చెందిన 40మంది బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశం తో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు [illegible] శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# షేక్ ఖలీల్‌కు ఘన సన్మానం



**చండూరు రూరల్,మే10,ప్రభావార్త:**

చండూర్ మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన షేక్ ఖలీల్‌ను ఆదివారం చండూరు మండలం ఇడి కూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ గని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎండి రహమతుల్లా,సయ్యద్ మెయిన్ ఖాద్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం :కూసుకుంట్ల



**మర్రిగూడ,మే10,ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మర్రిగూడ మండలంలోని ఖుదా బక్షిపల్లి,శివన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని,కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని నెలలోజులు గడిచిన కొనుగోలు జరగడంలేదని,అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిచి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చి కుప్పలుగా పోసి ఎండలో పడిగా పులుకాస్తూ ఉన్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షం వస్తే తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం బాధ్యత వహించి కొనుగోలు చేయాలన్నారు.వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెందిందని అన్నారు.ప్రభుత్వం మిల్లర్లు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు.రైతుల బాధలు మంత్రులు,ఎమ్మెల్యేకు పట్టడంలేదని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచకపోతే నియోజకవర్గం స్థాయిలో మహాధర్నాకు సిద్ధమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ

కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్,మాజీ సర్పంచులు ఐలి లక్షీ ్మనరసింహ,దేశిడి సురేందర్ రెడ్డి,ఎడ్ల శ్రీరాములు,మాజీ ఎంపీటీసీలు ఊరి పక్క సరితా నరేష్,మారగోని వెంకటయ్య యాదవ్,ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య,నాయకులు చెరుకు శ్రీరామ గౌడ్,రంగినేని యాదగిరిరావు,ఆకారపు శ్రీను, సంక బుడ్డి నరసింహ,మాధగోని రాజు,శిశుపాల్ రెడ్డి,లోడే యాదయ్య,దీప శ్రీనివాసరెడ్డి,బండి యాదయ్య,వనమాల మహేష్,లపంగి బిక్షం,ఆంగోత్ హరిప్రసాద్ నాయక్,నున్నగోపుల గిరి,లెంకలపల్లి పాపాచారి,మాధగోని హరికృష్ణ,నల్ల శేఖర్, కొండాపురం నరేష్,మల్లం అంజయ్య,బోయపల్లి శ్రీకాంత్,మాద సత్తయ్య,చిలువేరు చిన్న రాములు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు

## షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్



**నకిరేకల్. ప్రభాతవార్త, మే 10,** పంట పండించడం కంటే పండిన వడ్లను అమ్ముకోవడమే రైతులకు పెద్ద సవాల్‌గా మారిందని తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, లారీల కొరత, అదనపు వసూళ్లతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నకిరేకల్ మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచనతో ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రోజుల తరబడి కల్లాల్లో ఉన్న ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయన్నారు. ప్రభుత్వం వడ్ల కొనుగోలు సక్రమంగా నిర్వహించకపోవడం, సరిపడా లారీలు లేక ధాన్యం తరలింపులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్తాకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చి నెలరోజులు గడిచినా కాంటాలు పెట్టని పరిస్థితి నెలకొందని తెలిపారు. లారీలు బ్యాక్ చేసేందుకు కూడా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు తమ వద్ద వాపోయినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులే ఉన్నప్పటికీ, నకిరేకల్ నియోజకవర్గంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని పేర్కొన్నారు. పంట పండించడం కంటే పండిన పంటను అమ్ముకోవడమే రైతులకు పెద్ద సవాల్‌గా మారిందన్నారు. రైతు రాజ్యంలో రైతు కన్నీరు పెట్టుకుంటే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే వారమని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సమస్యలపై అవగాహన లేకుండా కేవలం విమర్శల రాజకీయాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్ల యాజమాన్యాలు, లారీ డ్రైవర్లు కుమ్మక్కై రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తోందని విమ ర్శించారు. సరైన సమయంలో ధాన్యం తూకం వేయకపోవడం, వర్షాలు, ఎండల కారణంగా రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాసనగోడుకు చెందిన చౌగోని రాములు అనే రైతు నెల రోజులుగా ఐకేపీ కేంద్రంలో వడ్లు ఆరబోస్తూ వడదెబ్బకు మృతి చెందినా, ఇప్పటికీ ఆయన కుటుంబ సభ్యులు అదే ధాన్యపు కుప్పను అమ్మకం కోసం ఎదురు చూడటం చాలా బాధాకరమని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పంట తడిసిపోవడం వంటి సమస్యలను కూడా రైతులు వివరించారని తెలిపారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారులు, డీసీవో, అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రైతు కష్టానికి గౌరవం దక్కేలా ప్రభుత్వం, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నకిరేకల్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, మాజీ సర్పంచ్ ఏకుల కవితవిజయ్, మాజీ ఎంపీటీసీ నాగేల్లి వెంకటయ్య, నోముల సతీష్, కొండ బద్రయ్య, కల్లేపల్లి వెంకన్న, కల్లేపల్లి శ్రీకాంత్, దూదిమెట్ల లింగయ్య, కల్లేపల్లి యాదగిరి, నోముల పాండు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, మే 10, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వివాహ వేడుక సందడి నెలకొంది. నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోగుల చంద్రయ్య గౌడ్ పూలమ్మ దంపతుల కుమారుడు పోగుల హరీష్ గౌడ్ శ్రావణీల వివాహ వేడుకకు నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న ఆయనకు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, పులిగిల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మిట్టపల్లి శివశంకర్,ఐతగోని నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, వార్డు సభ్యులు ఐతగోని సైదులు గౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, ఎరుకల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, మైనం ఉమా అంబేద్కర్, పార్టీ నాయకులు పొడిచేటి సైదులు గౌడ్, యర్కల సైదులు గౌడ్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, మద్దెల గణేష్, మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా తదితరులు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందజేశారు.

# అవిక, భవికలను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి

**కట్టంగూర్, మే 10, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. మండల కేంద్రానికి చెందిన పంతంగి బాలకృష్ణ గౌడ్ మాధురి దంపతుల కుమార్తెలు అవిక, భవికల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్ పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను,పులిగిల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి,వార్డు సభ్యులు ఐతగోని సైదులు గౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, ఎరుకల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, మైనం ఉమా అంబేద్కర్ మరియు పార్టీ నాయకులు పొడిచేటి సైదులుగౌడ్, యర్కల సైదులు గౌడ్, కాపుగంటి నరేష్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, మద్దెల గణేష్, మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.






# కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ సెల్ నిర్మాణ సమీక్ష సమావేశం

**చిట్యాల, మే 10, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎస్సీ సెల్ నిర్మాణ సమీక్ష సమావేశం యాదవ సంఘం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ నిర్మాణ కోఆర్డినేటర్ మందుల సూర్య కిరణ్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ జిల్లా చైర్మన్ బోడస్వామి హాజరైనారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**చిట్యాల, మే 10, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, నాగిళ్ల సుధాకర్ నాయకులు బొబ్బల రామ్ రెడ్డి, ఎద్దులపురి కృష్ణ, దేశపాక రాజేష్, కమ్మంపాటి సతీష్, మన్నెం సైదులు తదితరులు ఉన్నారు.

# కందాల లక్ష్మీ మృతదేహానికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి



**నకిరేకల్, ప్రభాతవార్త .మే 10,** నకిరేకల్ పట్టణానికి చెందిన ఏవీఎం విద్యా సంస్థల అధినేత కందాల పాపిరెడ్డి సతీమణి కందాల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతురాలి నివాసానికి వెళ్లి లక్ష్మీ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త పాపిరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. లక్ష్మీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# ఈతపై చిన్నారుల ఆసక్తి

నల్లగొండ, మే 10, ప్రభాతవార్త :



వేసవిలో ఈత నేర్చుకునేందుకు చిన్నారులు ఆసక్తి చూపిస్తున్నారు. సెలవులను సద్వినియోగం చేస్తూనే నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. నల్గొండ జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు బ్యాచ్‌లుగా ఈత నేర్పిస్తున్నారు. 600 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. పెద్దవారికి అడ్మిషన్ ఫీజు రూ.600, నెల ఫీజు రూ.1200, చిన్నారులకు అడ్మిషన్ ఫీజు రూ.600, నెల ఫీజు రూ.1000లకు చెల్లించాల్సి ఉంటుంది. నల్గొండ క్లబ్‌లోని ఈత కొలనులో 120 మంది అడ్మిషన్ పొందారు. హైటెక్ కాలనీలోని ఈత కొలనులో గంటకు రూ.80 చొప్పున ఫీజు వసూలు చేస్తున్నారు.

### రెండు నెలల పాటు ఈతలో శిక్షణ

ఇండోర్ స్టేడియంలోని ఈతకొలను పునఃప్రారంభించారు. రెండు నెలల పాటు శిక్షణ ఇస్తాం. ఇప్పటికే చాలామంది అడ్మిషన్లు పొందారు. నిబంధనలు తప్పక పాటించాలి. ప్రతి ఉదయం, సాయంత్రం బ్యాచ్‌ల వారీగా నేర్చుకునేందుకు అనుమతిస్తున్నాం.



### సంతోషంగా ఉంది

### : రేవంత్ 7వ తరగతి

కొలనులో ఈత నేర్చుకుంటుంటే సంతోషంగా ఉంది. ప్రతి రోజూ సాయంత్రం గంటపాటు ఈత నేర్చుకుంటున్నా. తోటి స్నేహితులతో ఈత కొట్టడం ఆనందంగా ఉంది.



### కొత్త స్నేహితులు పరిచయం

### : ఉదయ్ కుమార్, 9వ తరగతి

మా తల్లిదండ్రులు ఈత శిక్షణకు పంపిస్తున్నారు. ఇక్కడే నూతన స్నేహితులు కూడా పరిచయమయ్యారు. తక్కువ సమయంలోనే ఈత నేర్చుకుంటున్నందుకు ఆనందంగా ఉంది.

### వారం నుంచి నేర్చుకుంటున్నా

### : షోయబ్ మాలిక్, 9వ తరగతి

ఈతకొలనుకు వారం నుంచి వస్తున్నా. అందరితో కలిసి ఈత నేర్చుకోవడం బాగుంది.



### ఈతకొలను పరిశుభ్రంగా ఉంచాలి

### :అక్బర్‌అలీ, డీఎస్‌వో, నల్గొండ

బాల, బాలికలకు ఈత నేర్చుకునేందుకు ప్రత్యేకంగా కోచ్‌లను నియమించాం. వారి సూచనలు, సలహాలతోనే ఈత నేర్చుకోవాలి. ఈత కొలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి.




# ప్రధాని మోదీ బహిరంగ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 10,



హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభకు ఆదివారం శాలిగౌరారం మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.8 వేల కోట్లతో అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారని తెలిపారు. బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరగాని యాదగిరి, ఎస్‌కే సయ్యద్, వేణుగోపాల్ రెడ్డి, భాషబోయిన వెంకన్న, పాండురంగయ్య, నూనె గట్టయ్య, వేముల ఆంజనేయులు, గుండాల సైదులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మీయ బంధువు సీఎం రేవంత్ రెడ్డి

**: డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత**



**నల్లగొండ మే 10 ప్రభాత వార్త:** ఆదివారం నాడు నల్గొండ పట్టణంలోని యాదవ సంఘ భవనంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణకై సమీక్ష సమావేశం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ సంస్థాగత నిర్మాణ ఇంచార్జీ మందుల సూర్యకిరణ్ హాజరైనారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 5 పదవులు దళితులకు దక్కాయని ఎస్సీ వర్గీకరణతో అణగారిన వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు. దళితుల ఆత్మీయ బంధువుగా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని కొనియాడారు. దళితులను వంచించిన కేసీఆర్ ను బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మబోరని 2029లో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మందుల సూర్య కుమార్ మాట్లాడుతూ సంస్థాగతంగా దళిత విభాగం బలంగా ఉందని కాంగ్రెస్ కు అండగా నిలిచేది దళితులేనని అన్నారు సామాజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మండల గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, బీసీ సెల్ చైర్మన్ జిల్లా పల్లి పరమేష్,వేముల గోపి,కుర్చటి గణేష్,పేరిక అంజయ్య, పుల్లెంల సందీప్, చింతపల్లి బాలకృష్ణ, సంజయ్,వినోద్, చిరుమర్తి ఉపేందర్, పెరిక హరి ప్రసాద్ , పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంపై యువతి ఫిర్యాదు

**హైవేపై దింపి వేయడంతో దిగ్భ్రాంతి చెందిన యువతి**





**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 10** ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఒక యువతి ఫిర్యాదు చేసింది. తనను బస్సు స్టాప్‌కు కాకుండా హైవే బైపాస్ వద్ద దింపివేశాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.యువతి తెలిపిన వివరాల ప్రకారం, ఆమె దిల్సుఖ్‌నగర్ నుంచి నార్కట్‌పల్లి వరకు టికెట్ తీసుకుంది. అయితే రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో డ్రైవర్ బస్సును నార్కట్‌పల్లి బస్ స్టాండ్‌లోకి తీసుకెళ్లకుండా హైవేపై దింపివేశాడని పేర్కొంది. ఆ సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో భయాందోళనకు గురయ్యానని తెలిపింది.టికెట్ నార్కట్‌పల్లి బస్ స్టాప్ వరకు జారీ అయినప్పటికీ, డ్రైవర్ అక్కడ దింపేందుకు నిరాకరించాడని ఆమె ఆరోపించింది. రాత్రి వేళలో ఒంటరిగా ఉన్న మహిళను ఇలా దింపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించింది.ఈ ఘటనపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన యువతి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

# విద్యార్థుల కొరకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 10



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో ని స్థానిక పి.ఎం.శ్రీ జెడ్పిహెచ్ఎస్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 15 రోజులపాటు వేసవి శిక్షణ క్యాంపును నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చిత్రలేఖనం, క్రీడలు, యోగా, కరాటేతో పాటు ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడనుందని ఆయన తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ క్యాంపులో జెడ్పిహెచ్ఎస్ బ్రాహ్మణ వెల్లెముల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించబడిందని, మొత్తం 100 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం ఉండటంతో, ఆసక్తి ఉన్న విద్యార్థులు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కోరారు.

# కేంద్ర మంత్రిపై భీమ్ ఆర్మీ ఆగ్రహం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 10** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని భీమ్ ఆర్మీ నేతలు డిమాండ్ చేశారు. మంత్రి కుమారుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నల్గొండ జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు తీవ్ర స్థాయిలో స్పందించారు.మైనర్ బాలికపై అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు వెలువడటం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన కారణంగా బాధితురాలు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించిందని తెలిపారు. అయినప్పటికీ పోలీసుల నిర్లక్ష్యం కారణంగా కేసు నమోదు ఆలస్యమవుతోందని విమర్శించారు.చట్టం అందరికీ సమానమా కాదా అనే ప్రశ్న తలెత్తుతోందని, ప్రభావశీలులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారని ఆరోపించారు. "బేటీ బచావో" అంటూ నినాదాలు చేసే నాయకులు ఇలాంటి సందర్భాల్లో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని భీమ్ ఆర్మీ నేతలు డిమాండ్ చేశారు.విచారణపై ఎలాంటి ప్రభావం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# స్కంద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రామన్నపేట, మే10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం స్కంద లైవ్ లైన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 94 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 76 మందికి రక్తం, మూత్ర పరీక్షలతో పాటు ఈ.సీ.జీ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించారు. అనంతరం రోగులకు ఉచితంగా వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిటికల్ కేర్ అండ్ పెయిన్ ఫిజీషియన్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొత్త మాను సోంబాబు, స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రాగమాలిక దేవి, జనరల్ సర్జన్



డాక్టర్ రూపేష్, హెచ్ .ఆర్ మేనేజర్ వి. సువర్ణ, మార్కెటింగ్ మేనేజర్ ఆర్. నవీన్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసీ, ల్యాబ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

**భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త**

భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డీ హాజరై ఆలయంల ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోద రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి నారాయణ గౌడ్, భువనగిరి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డీ, మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, బండ సోమవారం సర్పంచ్ కాటిక జంగయ్య యాదవ్, కోడూరి ధనమ్మ సత్యనారాయణ గౌడ్ నాగేల్లి రమేష్ బిఆర్ఎస్ నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, బోల్లేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు



# ఈకేవైసీ నమోదులో శభాష్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డుల ఈకేవైసీ నమోదులో జిల్లా రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో చేపట్టిన సమగ్ర కార్యాచరణ, అధికారుల సమన్వయం, ఫీల్డ్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో ఈకేవైసీ ప్రక్రియ వేగంగా పూర్తి అవుతోంది. జిల్లాలో మొత్తం 1,18,117 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా ఇప్పటివరకు 1,12,632 మంది ఈకేవైసీ నమోదు పూర్తి చేసుకున్నారు. కేవలం 5,485 మంది మాత్రమే పెండింగ్‌లో ఉండటంతో జిల్లా మొత్తం పురోగతి 95.36 శాతానికి చేరుకుంది. ఈకేవైసీ నమోదులో ఆలేరు మండలం 97.17 శాతం పురోగతితో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది. నారాయణపూర్, బీబీనగర్, రామన్నపేట, గుండాల మండలాలు కూడా 96 శాతానికి పైగా నమోదు పూర్తి చేసి ముందంజలో నిలిచాయి. గ్రామాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ఆధార్ ధృవీకరణ, బయోమెట్రిక్ నమోదు, మొబైల్ ఆధారిత ధృవీకరణ ప్రక్రియలను వేగవంతం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కార్మికులను చైతన్యపరుస్తూ నమోదు పూర్తి చేయిస్తున్నారు. వలిగొండ మండలంలో 10,102 మంది యాక్టివ్ కార్మికుల్లో 9,389 మంది ఈకేవైసీ పూర్తి చేయగా 692 మంది పెండింగ్‌లో ఉన్నారు. అడ్డగూడూరు మండలంలో 6,723 మందిలో 6,320 మంది నమోదు పూర్తి చేయగా 395 మంది మిగిలి ఉన్నారు. మోత్కూర్‌పల్లి మండలంలో 7,613 మందిలో 7,167 మంది ఈకేవైసీ పూర్తి చేయగా 433 మంది పెండింగ్‌లో ఉన్నారు. రాజపేట మండలంలో 8,230 మందిలో 7,774 మంది నమోదు పూర్తి కాగా 446 మంది నమోదు చేయాల్సి ఉంది. ఆత్మకూరు (ఎం) మండలంలో 6,839 మందిలో 6,464 మంది నమోదు పూర్తి చేసి 94.60 శాతం పురోగతి సాధించింది. బొమ్మలరామారం మండలంలో 5,391 మందిలో 5,094 మంది నమోదు పూర్తి చేయగా 271 మంది పెండింగ్‌లో ఉన్నారు. యాదగిరిగుట్ట మండలంలో 5,475 మందిలో 5,196 మంది ఈకేవైసీ పూర్తి చేశారు. భువనగిరి మండలంలో 8,670 మందిలో 8,279 మంది నమోదు పూర్తి చేయగా 383 మంది పెండింగ్‌లో ఉన్నారు. మోత్కూరు మండలంలో 3,590 మందిలో 3,425 మంది నమోదు పూర్తి కాగా 158 మంది మిగిలి ఉన్నారు. చౌటుప్పల్ మండలంలో 7,073 మందిలో 6,749 మంది నమోదు పూర్తి చేసి 95.62 శాతం పురోగతి నమోదు చేసింది. పోచంపల్లి మండలంలో 5,177 మందిలో 4,959 మంది నమోదు పూర్తి చేయగా 211 మంది పెండింగ్‌లో ఉన్నారు. మోటకొండూరు మండలంలో 5,115 మందిలో 4,905 మంది ఈకేవైసీ పూర్తి చేసి 203 మంది మిగిలి ఉన్నారు. గుండాల మండలంలో 9,075 మందిలో 8,704 మంది నమోదు పూర్తి చేసి 96.09 శాతం పురోగతి సాధించింది. రామన్నపేట మండలంలో 7,824 మందిలో 7,525 మంది నమోదు పూర్తి కాగా 291 మంది పెండింగ్‌లో ఉన్నారు. బీబీనగర్ మండలంలో 5,827 మందిలో 5,605 మంది ఈకేవైసీ పూర్తి చేశారు. నారాయణపూర్ మండలంలో అత్యధికంగా 11,334 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా వారిలో 10,951 మంది ఈకేవైసీ పూర్తి చేసి 96.66 శాతం పురోగతి సాధించారు. ఆలేరు మండలంలో 4,059 మందిలో 3,944 మంది నమోదు పూర్తి చేసి జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది



### 100 శాతం లక్ష్యంతో ముందుకు

.గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి

ఈ కేవైసీ నమోదులో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డి తెలిపారు. ఈ కేవైసీ నమోదు తో పారదర్శకంగా కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లింపులు జరుగుతున్నాయని ,మిగిలిన కార్మికుల ఈకేవైసీ నమోదును కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను వంద శాతం లక్ష్యానికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని అయన తెలిపారు





# ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**వికలాంగుల సమస్యల పరిష్కారానికి పోరాట కార్యాచరణ అవసరం**

**: జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్**



**అడ్డగూడూరు, మే 10 (ప్రభాత వార్త)**

:ఈ నెల 29, 30, 31 తేదీలలో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో నిర్వహించిన ఎన్‌పీఆర్‌డీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల వ్యాప్తంగా వికలాంగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల సర్టిఫికెట్ పొందిన మూడు సంవత్సరాలు గడిచినా పెన్షన్లు మంజూరు కావడం లేదని, ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఇంకా చాలామంది వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు, యూడీఐడీ కార్డులు అందలేదని పేర్కొంటూ, వాటిని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఐదు శాతం వికలాంగుల కోటా ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు లభించడం లేదని విమర్శించారు. అర్హులైన వికలాంగులకు ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో గతంలో 150 రోజుల పని కల్పించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం పని కల్పించకపోవడంతో వికలాంగులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేకంగా తగిన పనులు కల్పించి, ఉపాధి హామీ పథకంలో 150 రోజుల పని, రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ హక్కుల పోరాటాల కార్యాచరణ రూపొందించేందుకు యాదగిరిగుట్టలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి శ్రీహరి, గట్టుసింగారం గ్రామ అధ్యక్షులు మద్ది వీరయ్య, ప్రధాన కార్యదర్శి కేశపోయిన రవి, ఉపాధ్యక్షులు వల్లపు లింగమయ్య, సహాయ కార్యదర్శి జంపాల సోమనరసయ్య, కోశాధికారి అలువాల మంజుల, నిమ్మల వెంకన్న, వేముల రాములు, మధ్య లింగమ్మ తదితరులు పాల్గొన్నారు

# బీసీ జనగణన కోసం వీహెచ్ దీక్షకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మద్దతు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

: దేశవ్యాప్తంగా బీసీలకు ప్రత్యేక కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, ప్రభుత్వసలహాదారువి. హనుమంతరావు అంబర్‌పేటలోని తన నివాసంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మద్దతు ప్రకటించారు. ఆదివారం వీహెచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీక్షలో పాల్గొన్న ఆయన బీసీ వర్గాల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలంటే బీసీ జనగణన అత్యవసరమని స్పష్టం చేశారు. బీసీల అసలు జనాభా గణాంకాలు వెలుగులోకి వచ్చినప్పుడే వారికి రావాల్సిన హక్కులు, అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీ వర్గాలు దశాబ్దాలుగా సముచిత ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్నాయని, కులవారీ గణన ద్వారానే వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి దేశానికి తెలుస్తుందని తెలిపారు. బీసీ జనాభాకు అనుగుణంగా విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వి. హనుమంతరావు చేపట్టిన దీక్ష సామాజిక న్యాయం కోసం జరుగుతున్న మహత్తర ఉద్యమమని, దీనికి బీసీ సమాజం విస్తృత మద్దతు తెలుపుతోందని ఎమ్మెల్యే అన్నారు. హనుమంతరావు చేస్తున్న పోరాటానికి తాము అండగా నిలుస్తామని, బీసీల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ



ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశవ్యాప్తంగా బీసీ జనగణన చేపట్టి వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు, సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్.**

**మిర్యాలగూడ, మే 10. ప్రభాతవార్త:.**



ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పారదర్శకత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో రాజకీయాలకతీతంగా అర్హత గల వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు సుమారు పది లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాభై వేల రూపాయల విరాళం అందచేత

**మాడుగులపల్లి, మే 10 ప్రభాతవార్త**



ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య,ఐక్యత,భక్తి భావాలను పెంపొందిస్తాయని మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కుక్కడం గ్రామంలో, శ్రీ అభయ ఆంజనేయ స్వామి, ధ్వజ స్తంభ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజ కార్యక్రమం లో పాల్గొని, 50,000 రూపాయలను గుడికి విరాళం అందచేశారు. అనంతరం అయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ప్రజల మధ్య భక్తి భావాలు పెరుగుతాయని, గ్రామాలలో ఆత్మీయ అనుబంధాలకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు.కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులున్నారు

## నేటి నుండి ఆదర్శ పాఠశాలలో వేసవి శిబిరం

**ప్రిన్సిపాల్ రంజిత**

**మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ ఆదర్శ పాఠశాలలో ఈ నెల 11 నుంచి 25 వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ ఎల్.రంజిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు వేసవి శిక్షణలు నిర్వహిస్తున్నామని, శిక్షణలో బాగంగా విద్యార్థులకు సంగీతం, క్రీడలు, డ్రాయింగ్ , నృత్య కృత్యాలను నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా శిబిరంలో చేరవచ్చని ప్రిన్సిపాల్ కోరారు

## పారిశుద్ధ్య కార్మికుడి మృతి

**మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు దైద వెంకట య్య(65) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల సర్పంచ్ కొండా అరుణ సోమయ్య, గ్రామ కార్యదర్శి జగదీష్ లు సంతాపం వ్యక్తం చేసి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పారిశుధ్య కార్మికుడి మృతిపట్ల సంక్రాంతి లక్ష్మణ్ రావు, కార్మికులు దైద నాగయ్య, ముద్దం మట్టయ్య, నీరుడు రామయ్య తదితరులు సంతాపం తెలిపారు

## కమలం సభకు బయలుదేరిన కమల దళం

**మాడుగులపల్లి, మే 10 ప్రభాతవార్త**

తెలంగాణ వ్యాప్తంగా, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలకు, శంకుస్థాపనలకు,అనంతరం హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు విచేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభకు, ఆదివారం బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి లతో పాటు. మండల నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరినట్లు తెలిపారు

## ఇక పై ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేటమే10ప్రభాతవార్త.**



:ఇక పై ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం.డివిజన్ స్థాయి అధికా రులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలి. డివిజన్ పరిధిలోని ప్రజలు వారి సమస్యలను ఆర్ డి ఓ కార్యా లయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చు. ఇక పై ప్రతి సోమవారం ఆర్ డి ఓ కార్యాలయాలలో ప్రజావాణి కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ స్థాయి ప్రజావానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్డిఓ లను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో మాత్రమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక పై ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి,వ్యవహరిస్తారనితెలిపారు. డివిజన్ పరిధిలోని డివిజనల్ అధికారులు అందరూ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు

## నూతన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి లత**

**.ధర్మపురి,ప్రభాతవార్త.**

రైతులు నూతన పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి లత అన్నారు. ధర్మపురి మండలం,దోనూరు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను ఆదివారం ఆమె సందర్శించారు.గ్రామంలోని ఇరువురు రైతుల తోటలను సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె పలువురు రైతులతో మాట్లాడుతూ నూతన పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ గెలలను పరిశీలించిన అనంతరం ఎరువుల వాడకం,గెలల కోతకు సంబంధించిన సమయం, పంట సాగు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఏదైనా సమాచారం కోసం తమ శాఖకు సంబంధించి అధికారులను సంప్రదించాలని సూచించారు




## ఘనంగా పీవీ రావు జయంతి

**మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త**



మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ మాన్యశ్రీ పోతుల విగ్నేశ్వర రావు (పివిరావు)74 వ జయంతి వేడుకలను ఆదివారం మిర్యాలగూడ మాల మహానాడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎస్సీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, ప్రముఖ అంబేద్కర్ రైట్స్ డాక్టర్ జాడి రాజు, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు పీవీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చిలుకూరి అభినవ్, కోడిరెక్క కుమార్, పెరుమాళ్ళ జీవన్ కుమార్, గద్దం విజయ్ కుమార్, ఒరుగంటి చంద్రశేఖర్, తాళ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ జంక్షన్ల వద్ద జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలి

**యుద్ధ ప్రాతిపదికన ఫ్లైఓవర్లు నిర్మాణం చేపట్టాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్**

**మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త**





మిర్యాలగూడ పట్టణ పరిధిలో బైపాస్ రోడ్డుపై నందిపాడు జంక్షన్ స్పీడ్ బ్రేకర్ల వద్ద జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్లను గుర్తించే కలర్ లేక పోవడంవల్ల వేగంగా వచ్చే వాహన దారులు గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బైపాస్ జంక్షన్ల వద్ద ఫ్లైవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. బైపాస్ వెంట వైన్స్ లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్లపాడు, నాయకులు గోవిందరెడ్డి, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు

# చిల్లె పల్లిలో నేడు గంగాదేవి జాతర

**నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలోని మూసీ నది ఒడ్డున గల గంగాదేవి జాతరను ఈనెల 11న వైభవంగా, సాంప్రదాయిసిద్ధంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు, గంగాదేవి జాతరను గత 7 దశాబ్దాలుగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి యాదవులు అత్యంత ఘనంగా జరుపుకుంటారు, జాతర సందర్భంగా ఆదివారం రాత్రి యాదవులు పసుపు కుంకుమలతో అలంకరించిన మందగంపలను నెత్తిన పెట్టుకొని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి సేకరించిన బియ్యంతో కుల పెద్ద రాశి భోజనం ఎత్తుకొని జాతరను ప్రారంభిస్తారు, మిగిలిన వారంతా మేకలు గొర్రెలు తెచ్చుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు, వేలాదిమంది భక్తులు తమ ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లిని దర్శించి మొక్కులు చెల్లించుకుంటారు, అనంతరం మూసీ నదిలో ఉన్న దేవత వద్ద కొబ్బరికాయలు కొట్టి



పసుపు కుంకుమలతో పూజలు చేస్తారు, మూసినదిలో పవిత్ర స్నానాలు చేస్తారు, ఈ జాతరకు పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు హాజరవుతారు జాతర సందర్భంగా చిల్లేపల్లి గ్రామస్తులు తమ బంధువు లను మిత్రులను ఆద పడుచులను పిలుచుకుంటారు, మూసినది ఒడ్డున గంగమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో దుకాణాలను ఏర్పాటు చేస్తారు, జాతరకు కావలసిన ఏర్పాట్లను పూజారులు జడ వెంకటేశ్వర్లు, జడ గద్దయ్య కమిటీ సభ్యులు కొండ చిన్న రాములు, కొండ పెద్ద వెంకమ్మ, కొండ వెంకటమ్మ, కొండ కృష్ణయ్య, పేరం నర్సయ్య, బోరి గొర్ల పాపమ్మ, కొండ పిచ్చయ్య, కొండ సైదులు, కొండ వెంకన్న, కొండ వెంకయ్య, బోరు గొర్ల రోశయ్యలు పర్యవేక్షిస్తున్నారు

# కోతులు, కుక్కల బెడదను వారించండి

**నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీలో కోతుల కుక్కల బెడద నుండి రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు, ఊహించకుండా కోతుల గుంపు గృహాలపై, గృహాల ఆవరణలో సంచరిస్తుండడంతో ప్రస్తుత వేసవి కాలంలో ఆరుబయట ఎండబెట్టిన వివిధ రకాల ఆహార పదార్థాలను వస్తువులను, ఉతికి ఆరేసిన దుస్తులను వస్త్రాలను చెల్లా చెదారం , చిందరవందర చేస్తూ వాటిని పనికి రాకుండా చేస్తున్నాయని, వాటిని తరలించబోయిన వారి మీదకు ఎగబడుతున్నాయని గృహస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గుర్తుతెలియని వ్యక్తులు కోతుల గుంపులను వదిలి వెళుతుండడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు, అంతేకాకుండా కోతుల వెంట వాటి పిల్ల కోతులు కూడా ఉండడంతో వాటిని ఏమాత్రం కదిలించిన మీదకు వచ్చి కరుస్తున్నాయని పలువురు మహిళలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు, ప్రస్తుత వేసవి కాలంలో తయారు చేసిన ఆహార పదార్థాలను ఆరుబయట ఇంటి మీద ఎండబెట్టుకోలేకపోతున్నామన్నారు, వ్యాపార సంస్థల ముందు ఉన్న సామాన్లను సైతం చెల్లా చెదరు చేస్తున్నాయి దీనికి తోడు వీధుల్లో కుక్కలు సంచరిస్తున్నాయి, వేసవికాలం విద్యాలయాలకు సెలవులు కావడంతో కుక్కల గుంపు సంచరిస్తుండడంతో పిల్లలు భయాందోళనకు గురవుతున్నారు, కుక్కలు రహదారులపై వెళ్లే వాహనాలకు అడ్డువస్తుండడంతో ప్రమాదాలు సంభవిస్తాయని వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు, వెంటనే మున్సిపాలిటీ పాలకవర్గం అధికారులు చొరవ తీసుకొని మున్సిపాలిటీ పరిధిలో కోతుల కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు

# కీతవారిగూడెంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గరిడేపల్లి, మే 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 94 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 32 సంవత్సరాల అనంతరం అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి మధురాన కూతురు గుర్తు చేసుకుందాం. విద్య నేర్పిన గురువు లను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు అంతా తమ వ్యక్తిగత జీవిత అనుభవాలను పాఠశాల స్థాయి జ్ఞాపకాలను వేదికపై పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్య నేర్పిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా తమ పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. ఎన్ని అవరోధాలు వచ్చినా ఇబ్బందులు ఎదురైనా చదువు విషయంలో వెనకడుగు వేయవద్దని కోరారు. మీ పిల్లలందరికీ చదివే



అన్నిటికీ మూలాధారమని గుర్తుంచుకోవాలని సూచించారు. శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువులకు అసలైన విలువ ఇచ్చినట్లు వారి అభివర్ణించారు. తాము నేర్పిన పాఠాలతో ఈరోజు పూర్వ విద్యార్థులంతా అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు వారి పిల్లలను ఎలా చూసుకుంటున్నారు మనకు జన్మనిచ్చి సమాజంలో నేటి ఉన్నతమైన స్థానంలో నిలిపిన తల్లిదండ్రులను కూడా అంతకంటే మంచిగా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు అచ్చయ్య, భవాని, వెంకటేశ్వర్లు, సైదాచారి, సైదులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందించాలి..

## అఖిలభారత రైతు కూలీ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి మే 10, ప్రభాతవార్త :** రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందించకుంటే నిరంతరం పోరాటాలు తప్పవని అఖిలభారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు అన్నారు.మండలంలోని వెలిదండ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం గ్రామ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతాంగం,కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు కూలీ సంఘం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతులకు ఎరువుల విత్తనాల సబ్సిడీపై సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి వచ్చిన అనంతరం రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుని అందుకొని అమలు చేయడంలో కూడా ఈ గ్రామం నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నేడు రైతాంగానికి నష్టం కలిగించే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం నూతన విత్తన బిల్లు, గ్రామీణ కూలీలకు ఉపాధి కలిగించే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా కేంద్రం రాష్ట్రాలపై భారం వేసి తప్పుకునే ప్రయత్నం చేస్తున్న ఆరోపించారు. కాంగ్రెస్ రైతు కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంకోసం రైతులు, కూలీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం అఖిలభారత రైతు సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని 9 మందితో వేయడం జరిగిందని, అధ్యక్షునిగా చనగాని పెద్ద సాంబయ్య, కార్యదర్శిగా చింతమల్ల అంజయ్య, సభ్యులుగా గుండు మల్లయ్య, వల్లపు దాసు లచ్చయ్య,చనగాని పర్వతాలు,అలవాల శ్రీను,గుండు సైదులు,చామకూరి వెంకటయ్య, కారింగుల బ్రహ్మయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మా శెట్టి అంజయ్య, కామల్ల శ్రీను,చనగాని నారాయణ,లక్ష్మయ్య గుండు నగేష్,పోటు శ్రీహరి,తాళ్లూరి సూర్యం,పోటు మంగమ్మ,వీసాల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.







# మోడీ బహిరంగ సభకు తరలి వెళ్లిన బిజెపి నేతలు

**నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త**



హైదరాబాదులోని పరేడ గ్రౌండ్స్ లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు నేరేడుచర్ల మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బిజెపి నేతలు నాయకులు, కార్యకర్తలు మహిళలు తరలి వెళ్లారు, తరలి వెళ్లిన వారిలో పట్టణ మండల బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్, బిజెపి నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, రమణ, నందిపాటి హిందూజ, రూపాని ఉదయ్, ఉరిమల రామ్మూర్తి, శావయ్య, తదితరులు ఉన్నారు

# పెరిక కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కు ఆత్మీయ సన్మానం

**హుజూర్ నగర్ రూరల్,మే10, ప్రభాతవార్త:**



ఇటీవల తెలంగాణా ప్రభుత్వం పెరిక కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన దొంగరి వెంకటేశ్వర్లు ను గోపాలపురం గ్రామానికి చెందిన పిఏసి యస్ రిటైర్డ్ కార్యదర్శి చీకూరి లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేసారు. ఆదివారం ఆయన నివాసంలో పూలమాల, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో కలాలి సంఘం మాజీ చైర్మన్ చీకూరి గోవిందరావు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా సూర్యఅర్చనలు, గోమాతకు పూజలు

**మేళ్ళచెరువు మే 10 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా సూర్య దేవునికి సూర్య అర్చనలు, సూర్య నమస్కారములు, హారతులు, గోమాతకు విశేష పూజలు, గోప్రదర్శనలు, గుడిసేవలు, అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధ నుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, నరగిరినాధుని నరసింహాచార్యులు, రంగబట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయంలో రైతన్నల అరగోస

**కొనుగోలు కేంద్రాలు, హమాలి, రైస్ మిల్లర్ల నిర్వాకంతో నరకయాతన..**

.. రాజాపేట, మే 10 ప్రభాతవా

రాజాపేట మండలంలో రైతన్నల కష్టాలు చెప్పనలవిగా ఉన్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలుకు అరగోస పడుతున్నారు. గత నెల 13వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా నెల రోజులు కావస్తున్నప్పటికీ 20 ధాన్యం కొనుగోలు మాత్రమే అయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు రెండు నెలలు దాటే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సీజన్ లో సుమారు రెండున్నర లక్షల బస్తాలు ధాన్యం సేకరణ జరగగా ఈసారి దాదాపు రెట్టింపు బస్తాల ధాన్యం రానున్నట్లు ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అందుకు అనుగుణంగా మండలంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఎక్కువగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇందులో ఆరు కేంద్రాలను సమభవన సంఘాలకు, 14 కేంద్రాలు ఐజేపి ద్వారా కొనసాగిస్తున్నారు. కాగా కొనుగోలు కేంద్రాలలో మొత్తం 50 వేల వరకు బస్తాల ధాన్యం ఉండగా, మరో రెండు లక్షల బస్తాల ధాన్యం రాశులు నిల్వ ఉన్నాయి. మరి కొంత ధాన్యం రైతుల నుండి కేంద్రాలకు రానున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాశులు పోసిన ధాన్యం కాంటా అయ్యే వరకు రోజులు గడుస్తుండడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వల్ల రక్షణ కోసం తార్పండ్ల అద్దె, దొంగల నుండి రక్షించుకునేందుకు కావలా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఆర్థిక నష్టాలు తప్పడం లేదు. రైస్ మిల్లర్ల సతాయింపు అక్కడున్న హమాలీల ఆలస్యంతో కూడా మరింత ఇబ్బందులు రైతులకు కలుగుతున్నాయి. విపక్షాలు రైతుల కోసం ధాన్యం కొనుగోలు చేయాలంటూ పెడుతున్న ఏ కరువు ఆందోళన నిరసన అక్కరకు రాకుండా పోతున్నాయి. తరుగు నాణ్యత పేరుతో గిట్టుబాటు ధర కంటే తక్కువ చెల్లించనున్నట్లు, 40 కిలోల కంటే ఎక్కువ కాంటావేసి క్వింటాలకు నాలుగు కిలోల తరుగు తీయడం రైతులకు మరో రకమైన దోపిడీ జరుగుతుంది. ఇలా నెలలపాటు ధాన్యం



విక్రయింపు ఇబ్బందులు పడుతున్న రైతులు తరుగు నాణ్యత పేరుతో ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారు. పరిస్థితిని బట్టి కొందరు దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే అదనుగా అలుసుగా తీసుకుంటున్న దళారులు క్వింటాల్ కు 1600 నుండి 1700 రూపాయలకు కొనుగోలు చేసి రైతన్నలను నిలువునా ముంచుతున్నారు. సేద్యం చేసిన సమయం కష్టం కంటే పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతుల కళ్ళ నుంచి రక్త కన్నీరు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు బద్ధకం వీడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని పలు పార్టీల వారు డిమాండ్ చేస్తున్నారు.

# టెండర్ దుకాణాలపై సంఘం పేరుతో రసీదులు పంపడంపై పలు అనుమానాలు

## టెండర్దారుల పేర్లు పక్కనపెట్టి బిల్లుల జారీ.. విమర్శల వెల్లు వ

యాదగిరిగుట్ట మే 10, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పరిధిలో టెండర్ల ద్వారా కేటాయించిన దుకాణాలకు సంబంధించిన బిల్లులు, రసీదులు "వర్తక సంఘం" పేరుతో పంపుతున్న వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. టెండర్ ప్రక్రియలో అధికారికంగా పాల్గొని దుకాణాలను పొందిన వ్యక్తుల పేర్లకు బదులుగా సంఘం పేరుతో బిల్లులు దేవస్థానం జారీ చేయడం పట్ల పలువురు కొండ కింద వ్యాపారులు, భక్తులు, సామాజిక వర్గాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే దుకాణాల టెండర్ ప్రక్రియలో పాల్గొన్న టెండర్ దారులు భారీ మొత్తాలను చెల్లించి అధికారికంగా దుకాణాలను పొందుతుంటారు. అలాంటి సందర్భంలో ఆయా టెండర్లకు సంబంధించిన బిల్లులు, చెల్లింపుల రసీదులు నేరుగా టెండర్దారుల పేర్లపై ఉండాల్సిన అవసరం ఉందని భక్తులు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తిగత టెండర్దారుల పేర్లకు బదులుగా "వర్తక సంఘం" పేరుతో రసీదులు జారీ కావడం వల్ల లావాదేవీలలో పారదర్శకత లోపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది టెండర్దారులు ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "టెండర్ మేమే వేస్తాం.. డబ్బులు మేమే చెల్లిస్తాం.. కానీ రసీదులు మాత్రం సంఘం పేరుతో రావడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో ఏవైనా వివాదాలు తలెత్తితే బాధ్యత ఎవరిది?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. అధికారిక పత్రాల్లో అసలు టెండర్దారుల పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల భవిష్యత్తులో హక్కుల విషయంలో సమస్యలు తలెత్తే అవకాశముందని వారుఅభిప్రాయపడు తున్నారు. మరి కొందరు వ్యాపారులు ఈ వ్యవహారం వెనుక పరిపాలనా లోపమా? లేక ఉద్దేశపూర్వక చర్యలేమైనా ఉన్నాయా? అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. టెండర్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలంటే ప్రతి చెల్లింపు, ప్రతి రసీదు, ప్రతి ఒప్పందం స్పష్టంగా వ్యక్తిగత టెండర్దారుల పేర్లతోనే ఉండాలని వారు అంటున్నారు. సంఘం పేరుతో బిల్లులు పంపడం వల్ల అసలు లబ్ధిదారులు ఎవరు? బాధ్యత ఎవరిది? అనే అంశాలు గందరగోళానికి గురవుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. దేవస్థానానికి వచ్చే ఆదాయం ప్రజల విశ్వాసానికి సంబంధించినదని, అందువల్ల ప్రతి ఆర్థిక లావాదేవీ పూర్తి పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా భక్తుల విరాళాలు, దుకాణాల అద్దెలు, టెండర్ ఆదాయాలు వంటి అంశాల్లో ఎటువంటి అనుమానాలకు తావులేకుండా వ్యవహరిం చాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు."వర్తక సంఘం పేరుతో రసీదులు జారీ చేయడానికి ఉన్న నిబంధనలు ఏమిటి? అసలు టెండర్ పత్రాల్లో ఎవరి పేర్లు ఉన్నాయి? చెల్లింపులు ఎవరి ఖాతాల నుంచి జరుగుతు న్నాయి?" వంటి అంశాలపై అధికారిక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో యాదగిరిగుట్ట దేవస్థాన పరిపాలనపై విమర్శలు మరింత పెరుగుతున్నాయి. పారదర్శకతకు ప్రాధాన్యతనిచ్చే సంస్థగా పేరుగాంచిన దేవస్థానం ఇలాంటి అంశాల్లో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని భక్తులు, వ్యాపారులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తుండగా, సంబంధిత అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని అందరూ ఎదురుచూ స్తున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):

ఆలేరు మండలం శారాజీపేటలోని గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్‌పీహెచ్ఎస్) ఆవరణలో 20052006 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. "మళ్ళీ బడికి పోదాం 2026" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల కలయికతో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ప్రభాకర్ రెడ్డి, కిష్టయ్య, నాగేందర్, జంగయ్య, సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 20 ఏళ్ల తర్వాత కూడా విద్యార్థులు ఒకే చోట చేరి పాఠశాల పట్ల గౌరవాన్ని చాటుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు మళ్లీ కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 20052006 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## నేటి నుండి వేసవి శిక్షణా శిబిరం

రాజాపేట, మే 10 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందని ఎంఈఓ చందా రమేష్, ప్రోగ్రాం ఇంచార్జ్ పీఎం శ్రీ హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు లు తెలిపారు. ఆదివారం విలేకరులకు వివరాలు చెబుతూ మండలం లోని విద్యార్థులు అందరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు . ఈ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మండలం లోని ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు ఈ 15 రోజుల శిబిరంలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తూ ఇండోర్ గేమ్స్, జనరల్ నాలెడ్జ్, వ్యక్తిత్వ వికాసం, బొమ్మల తయారీ, సంగీతం , డ్రాయింగ్ తదితర అంశాల పై అవగాహన కల్పిస్తారని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వారిని ప్రోత్సహిస్తూ పంపించాలని కోరారు.

## ప్రధాని మోదీ సభకు తరలిన ప్రజలు



రాజాపేట, మే 10 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రధాని మోదీ బహిరంగ సభకు ఆదివారం బిజెపి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ప్రత్యేక వాహనాలలో ఆయా గ్రామాల నుండి అనేకమంది స్వచ్ఛందంగా కూడా తరలివచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో సభకు బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీ పెద్దలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

..ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):

వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణ పొందుతూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ సూచించారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఆలేరు మండలంలోని కొలనుపాక జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్, డ్రాయింగ్, మ్యూజిక్, డాన్స్, యోగాతో పాటు ఇతర అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు.

## మోడీ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు.

.. ఆలేరు, మే 10 (ప్రభాతవార్త):

చలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు ఆలేరు మండలం నుంచి బీజేపీ పార్టీ కార్యకర్తలు భారీ స్థాయిలో జన సందోహంతో బయలుదేరారు. పార్టీ జెండాలు, నినాదాలతో ఉత్సాహంగా తరలిన కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం దేశానికి దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, బైరి మహేందర్, చిలుకు రాజు, రాంనర్సయ్య, మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు

.సూర్యాపేట రూరల్, మే 10 (ప్రభాతవార్త)

ఐకెపి కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు లారీల కొరత లేకుండా చూడాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో రైతులను కమీషన్ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో సూర్యాపేట మండల పరిధిలోని ఇమంపేట గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 20 రోజులు నుండి ఐకెపి కేంద్రాల్లో దాన్యం రాశులు పోసుకొని కాంటాలు వేస్తారని ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఒక్కొక్క కేంద్రానికి రెండు లారీలు మాత్రమే కేటాయించడంతో కాంటాలు వేసిన ధాన్యం ఎగుమతి దిగుమతుల వద్ద సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. అన్ని ఐకెపి కేంద్రాలకు లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు. కష్టపడి పండించిన పంట చేతికొచ్చి అమ్ముకునే దగ్గర కూడా రైతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాతావరణం లో వస్తున్న మార్పుల మూలంగా అనుకోకుండా అకాల వర్షాలు పడి చేతికి అందిన పంట ఐకెపి కేంద్రాల్లో తడిసి రైతులు నష్టపోతున్నారని అన్నారు. క్వింటాకు మూడు కేజీల తరుగు తీస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ



నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండి, తూర్పార పట్టిన ధాన్యాన్ని కాంటాలు వేసినా కూడా ఏదో ఒక పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కమిషన్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఐకెపి కేంద్ర నిర్వాహకులు కొంతమంది మిల్లర్లతో కుమ్మక్కై కావాలనే ధాన్యం ఎగుమతులలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి రైతులు యాదయ్య, వెంకన్న, గిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.




## పీఎం సభకు బయలుదేరి వెళ్లిన బిజెపి నాయకులు

తిరుమలగిరి మే 10 ప్రభాతవార్త.



పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ లో జరిగే జనగ్రహ సభకి తిరుమలగిరి మున్సిపాలిటి నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు వాటం బాలరాజు, కొండ సోమయ్య, కార్యదర్శులు పర్యపాటి ప్రశాంత్, వేల్పుల నాగరాజు, కోశాధికారి చీమల శ్రీకాంత్, యువమోర్చా అధ్యక్షులు భరత నాయక్, గిరిజన మోర్చా అధ్యక్షులు కృష్ణా నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాచర్ల కార్తీక్, సోషల్ మీడియా ఇన్చార్జ అక్కనపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, రూపాని వెంకన్న, నరేష్, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రాన్స్పోర్ట్ వెహికల్ కి సమయపాలన లేదా

తిరుమలగిరి మే 10 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో హైదరాబాద్ నుండి నిత్యం సరుకులు రవాణా చేసే ట్రాన్స్పోర్ట్ లారీకి సమయపాలన లేకపోవడమే కాక ట్రాఫిక్కు అంతరాయం కలగజేస్తుందని పలువురు బాటసారులు తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు రోడ్డు రవాణా నిబంధనల ప్రకారం నిత్యావసర సరుకులు సరపర చేసే లారీ ట్రాన్స్పోర్ట్ వెహికల్ ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే పట్టణాలలో అనుమతి ఉన్నప్పటికీ ఆ అనుమతులను తుంగలో తొక్కి 10 నుండి వంటిగంటల వరకు తిరుమలగిరి నాలుగు రోడ్ల కూడలిలలో వారి ఇష్టానుసారంగా ట్రాన్స్పోర్ట్ వెహికల్ లారీని తిప్పుతూ తెచ్చిన సరుకులను దింపుతున్నప్పుడు ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని పలువురు బాటసారులు మరియు మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి మున్సిపాలిటీ నిత్యం రద్దీగా ఉండడంతో టాపిక్కు అంతరాయం ఏర్పడుతుంది ఇదే కాకుండా తిరుమలగిరి కి నాలుగు జిల్లాల నుంచి ప్రజలు వారి అవసరాలు నిమిత్తం వచ్చి పోవడం వల్ల మినిమం 10000 మంది వరకు రోజువారి అవసరాలకు ప్రజలు వచ్చిపోతుంటారు దానివల్ల పబ్లిక్ రద్దీగా ఉండడంతో టాపిక్కు ఇప్పటికే ఇబ్బందికరంగా మారింది అయినా ఈ ట్రాన్స్పోర్ట్ వెహికల్ తిరగడం



వల్ల రోడ్ల వెంట షాపులు ఉండడంతో నడిరోడ్డు పైనే ఈ ట్రాన్స్పోర్ట్ లారీ ని ఆపడంతో టాపిక్కు అంతరం ఏర్పడుతుందని పలువురు మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాంటి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు సరైన నియంత్రణ చేయకపోవడమే కాక వారికి ఇష్టం వచ్చినట్లు తిరిగే అవకాశం కల్పించినందుకు ట్రాఫిక్ ఇబ్బందితో పాటు చాలామందికి అంతరాయం ఏర్పడుతుందని పలువురు మున్సిపాలిటీ ప్రజలు చెప్తున్నారు ఇలాంటి ట్రాన్స్పోర్ట్ వెహికల్ ను తొమిది గంటల లోపు కాకుండా 9 తర్వాత రోడ్డుపైకి వస్తే రోడ్డు నిబంధనల ప్రకారం దానికి ఫైన్ వేసి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూసుకోవాలని బాటసారులు మున్సిపాలిటీ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు

## బండీ భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి

తుంగతుర్తి. మే 10 ప్రభాతవార్త.



మైనర్ బాలిక ను నమ్మించి మోసం చేసి లైంగిక వేధింపులకు గురి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలని బి ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వేధింపులకు గురి అయినటువంటి యువతి కి ప్రభుత్వం అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న చాటు. మాటు రాజకీయ సంబంధం తో కేంద్రమంత్రి బండి సంజయ్ కేసును నిరుగార్చాలని చూస్తున్నారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ,నేరస్తున్ని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండు చేశారని అన్నారు. మైనర్ బాలిక కు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు సోమేష్. రమేష్. లక్ష్మయ్య ,నాగమల్లు,వెంకటేష్ ,లతీఫ్, గోపగాని వెంకన్న, చింతకుంట్ల సురేష్, కొల్లూరి మహేందర్,ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

.నూతనకల్.. ఏప్రిల్ 10 ప్రభాతవార్త.



.మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన (2005 2006) బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. 20 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వార్త రిపోర్టర్ పొన్నగాని జహంగీర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన డీజే ఏ జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్,

ఆత్మకూరు ఎం మే 10 ప్రభాతవార్త



ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్ జహంగీర్ గౌడ్ తల్లి చంద్రకళ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా నివాసం వచ్చి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్, జిల్లా కార్యదర్శి నోముల రవీందర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు, కార్యకర్తలు

మోత్కూర్ మే 10 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయి తొలిసారిగా అభివృద్ధి కార్యక్రమాలకు హైదరాబాదు విచ్చేస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయడానికి మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రాల నుండి బిజెపి కార్యకర్తలు నాయకులు ఆదివారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ పట్టణ



అధ్యక్షురాలు చాడమంజులారెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి పోచం సోమయ్య పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ ప్రధాన కార్యదర్శి జినకల దశరథ అన్నెపు సత్యనారాయణ ఎడ్ల రాము సజ్జనం మనోహర్ కార్యదర్శితీగల శ్రీధర్ గౌడ్ దేశ బోయిన రమణ గొడుగు చంద్రమోళి వంగాల శ్రీనివాస్ పురుగుల కృష్ణ బద్దం మహేందర్ రెడ్డి నల్ల మాసిరెడ్డి దండ బోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ విఫలం

**భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త**

భువనగిరి మండలం నందనం గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులకు, అధికారులకు, మిల్లర్లకు సఖ్యత లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటూ అవగాహన లేని పాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెల్లర్లతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాకెళ్లి గిరిజ రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి



నారాయణ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి, విఠల్ రెడ్డి, సాంబాంకరి వెంకటేష్, చింతల దేవేందర్ గౌడ్, కొండాపురం శ్రీనివాస్, మోలుగు నాగరాజు, చుక్క పద్మయ్య, ఉపసర్పంచ్ కాసాని శేఖర్ యాదవ్, రాసాల లింగ స్వామి యాదవ్, మధుసూదన్ రెడ్డి, సురేష్, రైతులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో ఘనంగా మదర్స్ డే వేడుకలు

**చౌటుప్పల్, మే ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో మాతృ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మ విపత్కర పరిస్థితుల్లోనూ త నడిని గుడిలా మలిచి తన కన్నవారిని సంరక్షించే గొ ప్పదేవత మాతృమూర్తి అని చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ మహిళ ప్రతినిధులు పేర్కొన్నారు. చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు మదర్స్ డే నూ పురస్కరించుకొని మాతృమూర్తులచే కేక్ కట్ చేసిమాతృమూర్తిలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్, కార్యదర్శి సుంకి గణేష్, మసరం యాదగిరి, పున్నా రామకృష్ణ, గోశిక కరుణాకర్, గంజి రవి, తడ కనరసింహా, లోక విష్ణు,



లక్ష్మయ్య, గోశిక పాండు, మాతృమూర్తులు కర్నాటి పిచ్చమ్మ, కోడి వనిత, కర్నాటి మోనిక, గోశిక శాంతి, జిల్లా లావణ్య, గోషిక సుమతి, పులిపాటి జయమ్మ, మసరం శారద, సుజన, పద్మ, మమత, కలమ్మ, లోక పుష్పలత, సుంకి ఉమా, మలుగు వసంత, దొంత లలిత, గంజి చంద్రకళ, శమంతకమణి తదితరులు పాల్గొన్నారు

# ఐఓసీఎల్ కంపెనీ వద్ద నిరసన తెలుపుతున్న మల్కాపురం గ్రామస్తులు

**చౌటుప్పల్, మే 10ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం పరిధిలో గల ఐఓసీఎల్ టెర్మినల్ ను ఆదివారం ప్రధాని మోడీ హైదరాబాద్ లో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్కాపురం ఐఓసీఎల్ టెర్మినల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ శిలాఫలకంపై స్థానిక సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ పేరు ప్రోటోకాల్ ప్రకారం లేకపోవడంతో గ్రామస్తులు నిరసన తెలిపారు. దీంతో స్పందించిన ఐవోసీఎల్ డీజీఎం విశ్వేశ్వర్ నాలుగు రోజుల్లో ప్రోటోకాల్ కు అనుగుణంగా నూతన శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తామని



హామీ ఇచ్చారు. అలాగే ఐఓసీఎల్ కంపెనీలో గ్రామ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన డీజీఎం త్వరలో తగు నిర్ణయం తీసుకుంటానని స్థానిక యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# గొల్లగట్టు ప్రధాన పూజారి మట్ట చక్రయ్య యాదవ్‌కు ఘన నివాళులు

**..సూర్యాపేట, మే 10 (ప్రభాతవార్త):**

తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన గొల్లగట్టు జాతర ప్రధాన పూజారి కీ.శే. మట్ట చక్రయ్య యాదవ్ కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి, ఆయన చిత్రపటానికి గొల్లగట్టు జాతర పుస్తక రచయిత డా. పోతరవేణి తిరుపతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్ట చక్రయ్య చిన్ననాటి నుంచే బైకాని పూజారిగా సేవలందిస్తూ తన జీవితాన్ని లింగమంతుల స్వామి సేవకే అంకితం చేశారని తెలిపారు. దక్షిణ తెలంగాణ వ్యాప్తంగా అనేక లింగమంతుల స్వామి దేవాలయాల నిర్మాణం, జాతరల నిర్వహణలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. యాదవుల పురాణ గాథలను ఎటువంటి తప్పిదాలు లేకుండా భావోద్వేగపూర్వకంగా కథాగానం చేయడంలో ఆయనకు అపారమైన పాండిత్యం ఉండేదని, ముఖ్యంగా కాటమరాజు కథా చక్రాన్ని గానం చేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని కొనియాడారు. తాను రచించిన గొల్లగట్టు జాతర పుస్తకంలో లింగమంతుల జాతర చారిత్రక నేపథ్యం, జాతర ఘట్టాలు, పూజా విధానం, జాతర



నిర్వహణలో యాదవులు, బైకాని పూజారుల పాత్ర వంటి అనేక అంశాలను మట్ట చక్రయ్య ద్వారా తెలుసుకున్నానని డా. పోతరవేణి తిరుపతి తెలిపారు. మట్ట చక్రయ్య అనేక మంది యాదవ సంప్రదాయ పూజారులకు మార్గదర్శిగా నిలిచారని, యాదవుల ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మరణం తెలంగాణ యాదవ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు జడల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మల్కాపూర్ పెట్రోలియం టెర్మినల్‌ప్రారంభించి నప్రధాని

**మోడీచౌటుప్పల్, మే 10 (ప్రభాతవార్త):**

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ పెట్రోలియం టెర్మినల్ను ప్రధాని మోదీ ఆదివారం వర్చువల్ గా ప్రారంభించారు. తెలంగాణ ఇంధన భద్రతను పటిష్ఠం చేయడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుంది. దీనివల్ల పారిశ్రామిక వృద్ధికి తోడ్పాటు అందడమే కాకుండా, వాహనదారులకు అంతరాయం లేని ఇంధన సరఫరా అందనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఈ టెర్మినల్ను నిర్మించారు. మల్కాపురం లోని ప్లాంటులో ఏర్పాటు చేసిన భారీ ల్ ఈ డి తెరపై వీక్షించారు







### జాతీయ మానవ హక్కులు, అవినీతి నిరోధక, నేర నిరోధక శాఖా జాతీయ ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ వాసి సురేందర్ రెడ్డి

**చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త**

జాతీయ మానవ హక్కులు, అవినీతి నిరోధక, నేర నిరోధక శాఖా జాతీయ ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం యెల్లగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, అడ్వకేట్ ఆ గ్రామ ఉప సర్పంచ్ కందగట్ల సురేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె ఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కందకట్ల సురేందర్ రెడ్డి సామాజిక సేవ, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి వ్యతిరేక పోరాటం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఆయన చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు డా. కె.ఎస్. జోతిశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేతన్నారు. తనను నియమించిన సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల హక్కుల పరిరక్షణ మరియు సమాజ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా సురేందర్ రెడ్డి ని అమ్మకం పట్ల ఈ ప్రాంత యువకులు ప్రజాప్రతితులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు



# ఉపాధి కూలీల దినసరి వేతనాలు వెంటనే చెల్లించాలి

**మోత్కూర్ మే 10 ప్రభాతవార్త**



ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ పిట్టల చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల కృషితో ఏర్పడిన ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసెందుకు మోడీ ప్రభుత్వం 12 ఏళ్లుగా ఎన్నో కుట్రలు చేసిందని విమర్శించ్చారు. చట్టాన్ని పూర్తిగా రద్దుచేస్తే ప్రజలు తిరుగపడుతారని గ్రహించి బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ బలహీన పరచి, చివరకు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పేరు మార్చి జీ రాంజీ పేరుతో పథకంగా ప్రవేశపెట్టిందని విమర్శించ్చారు. ఉపాధి హామీ చట్టానికి పాత పేరునే కొనసాగిస్తూ, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులు విడుదలచేసి, ఎండా కాలంలో పని కూలీలకు కనీస వసతులు కల్పించాలని, రోజుకు 600 గౌరవ వేతనం ఇస్తూ, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12 వేలు, సంవత్సరంలో 200 రోజులు పనికల్పించాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, మత్య సంఘం నాయకులు వెండి యాదగిరి, చేనేత నాయకులు చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభకు తరలిన బిజెపి శ్రేణులు

హుజూర్ నగర్ టౌన్, మే 10, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు లో ఆదివారం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు హుజూర్ నగర్ పట్టణం నుంచి బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పలువురు నాయకు లు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పిఎమ్ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్నందున బిజెపి తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పీఎం నరేంద్ర మోడీ వేలకోట్ల రూపాయల కేంద్ర నిధులతో మంజూరైన అనేక అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగర వేసి నరేంద్ర మోడీకి కానుక ఇస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజె పి నాయకులు కుందూరు కోటిరెడ్డి, సోమగాని ప్రదీప్, గుండా గోపి, కంటు నాగరాజు, మాడుగుల లక్ష్మీనారాయణ, కొప్పెర సాయి రాం, సత్ బల్వంత్ సింగ్, రాళ్ల బండి రామారావు, పైడిమర్రి విజ య్, జనార్ధన్, దుర్గాప్రసాద్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

హుజూర్ నగర్ టౌన్, మే 10, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో సోమవారం నుంచి 6వ తర గతి నుండి 9వ తరగతి చదువుతు న్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాతరాజు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు.

ఈ సమ్మర్ క్యాంప్ శిక్షణ లో భాగంగా విద్యార్థులకు చెస్, క్యారమ్స్, ఆర్ట్, క్రాఫ్ట్, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ ఇస్తా మని ఆయన తెలిపారు. ఈ శిక్షణ వల్ల విద్యార్థు లకు శారీరక దృఢ త్వం, ఆలోచనశక్తి మెరుగు పడు తుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు.

## పెరిక కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దొంగరి వెంకటేశ్వర్లుకు సన్మానం

హుజూర్ నగర్ టౌన్, మే 10, ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లును హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ 23 వార్డ్ కౌన్సిలర్ మంజుల హరిబాబు నివాసంలో ఆదివారం పలువురు నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు అలాగే బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన జక్కుల వీరయ్యను సైతం ఘనంగా సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అట్లూరి హరిబాబు, కౌన్సిలర్ పులి చింతల వెంకటరెడ్డి అమ ర్నాథరెడ్డి, వెంకట్ రాజు, చిలకరాజు లింగయ్య పండ్ల హుస్సేన్, కోలపూడి దయా కర్, ఆత్కూరి రమేష్, గడ్డం పర్వ తాలు, పాశం రామరాజు తదిత రులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల తల్లులకు గొడుగులు పంపిణీ

**నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త** మదర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో మండుటెండలలో వీధి వ్యాపారం చేస్తున్నతల్లులకు బిఆర్ యస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ గొడుగులు అందించి మిఠాయిలు తినిపించి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారుఈ



సందర్భంగా రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తూ, కుటుంబం కోసం తపించే ప్రతి తల్లి ఒక శక్తి స్వరూపం ప్రతి అడుగులోనూ మనల్ని వెన్నంటి ఉండి నడిపించే అమ్మకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలని. మన ఉనికికి కారణమై, నిస్వార్థ ప్రేమను పంచే లోకంలోని తల్లులందరికీ పాదాభివందనాలు తెలుపుతూ మున్సిపాలిటీ అధికారులు వీధి వ్యాపారస్థుల కోసం అక్కడక్కడ చలువ పందిళ్లు లేదా మంచినీటి సౌకర్యం కల్పిస్తే వారికి ఎంతో ఊరట లభిస్తుందని సాధారణ ప్రజలుగా మనం కూడా వారి దగ్గర వస్తువులు కొనేటప్పుడు కనికరం చూపిస్తూ, వీలైతే వారికి తాగడానికి మంచి నీరు అందించి సహాయ పడాలని కోరారు ఈ కార్యక్రమం లో ఇనుపాల పిచ్చి రెడ్డి అరె శ్రీకాంత్ షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు

## పరేడ్ గ్రౌండ్లో మోడీ సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు

పాలకీడు మే,10, ప్రభాతవార్త



హైద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు పాలకీడు మండలం నుండి హాజరవుతున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు అందరికీ స్వాగతం. మన ప్రధానమంత్రి ప్రియతమ నాయకులు శ్రీ నరేంద్ర మోడీజి కి హృదయపూర్వక స్వాగతం పలకడం కోసం భారతీయ జనతా పార్టీ పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరీ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడం జరిగింది .భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావటమే ధ్యేయంగా నరేంద్ర మోడీ పర్యటన జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు కొత్తూరి వెంకటేశ్వర్లు మండల సీనియర్ నాయకులు కాటూరి శేషగిరి రావు మండల ప్రధాన కార్యదర్శులు సురోజు ఉపేంద్ర చారి, మంద చిన లాజర్, పాలకవీడు భూత్ అధ్యక్షులు మరియు మూడో వార్డు నెంబర్ కొండ శ్రీను సీనియర్ నాయకులు, పుట్లూరి వెంకట్ రెడ్డి మహిళా నాయకురాలు దిద్దకుంట్ల కవిత ,బెట్టేతండా బూత్ అధ్యక్షులు వడిత్య వెంకటేష్, లావుడియా రమేష్ , జాన్ పహాడ్ దర్గా బూత్ అధ్యక్షులు భూక్యా ప్రకాష్ నాయక్, శూన్యపహాడ్ బూత్ అధ్యక్షులు రమావత్ నాగు నాయక్, మరియు బానోతు మగత, పానుగోతు రాజు,పాత ప్రసాదు, బుచ్చయ్య, మహిళలు, తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఎంజీయూలో మెగా టీచర్ రిక్రూట్మెంట్ డ్రైవ్

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 10** ఇన్నోక్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న మెగా టీచర్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇవ్వనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రైవేట్ స్కూళ్లలో టీచర్ల నియామకం కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ తమ సర్టిఫికెట్లతో ఉదయం 9 గంటల కల్ల ఎంజి యూ కు చేరుకోవాలని ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో సైతం తమ రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరు కావాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 7660055100 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## అమ్మ జ్ఞాపకార్థం దాహార్తి తీరుస్తూ.. మాతృప్రేమను చాటుకున్న తనయుడు

కట్టంగూర్, మే 10, ప్రభాతవార్త,





అమ్మంటే ప్రేమ.. అమ్మంటే మమకారం.. ఆ అమ్మ జ్ఞాపకాన్ని పదిమందికి ఉపయోగపడేలా చాటిచెప్పాడో కుమారుడు. మాతృ దినోత్సవం (మదర్స్ డే) సందర్భంగా తన తల్లిపై ఉన్న మమకారాన్ని సామాజిక సేవ రూపంలో చాటుకుని అందరి ప్రశంసలు అందు కుంటున్నారు ఈదులూరుకు చెందిన చకిలం చైతన్య భరద్వాజ్. బాటసారుల కోసం చలివేంద్రం ఏర్పాటు.. వేసవి కాలంలో ఎండలు మండిపోతున్న తరుణంలో, గ్రామం గుండా వెళ్లే బాటసారుల దాహం తీర్చడమే లక్ష్యంగా చకిలం చైతన్య భరద్వాజ్ తన తల్లి చకిలం మంజుల జ్ఞాపకార్థం సుమారు రూ. 40వేల వ్యయంతో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం చలివేంద్రాన్ని ఈదులూరు సర్పంచ్ విప్పలపల్లి అనితా శ్రీనివాస్ దాతలతో కలిసి ప్రారంభించారు. కేవలం వేడుకలు జరుపుకోడమే కాకుండా, సమాజానికి మేలు చేసే పని చేయాలనే ఆయన సంకల్పం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దాతలైన చకిలం చైతన్య భరద్వాజ్, చకిలం వెంకటేశ్వరరావు, చకిలం రమ్య, చకిలం సౌమ్యలను ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఈదులూరు గ్రామ సర్పంచి విప్పలపల్లి అనిత శ్రీనివాస్, ఉప సర్పంచి చింత నాగార్జున, గ్రామ కార్యదర్శి వెంకన్న, వార్డ్ సభ్యులు నలమాధ సైదులు, మురారి సైదమ్మ మోహన్, నామ ప్రశాంత్, చింత మంజుల, శ్యామల తుకారం, దండంపల్లి శ్రీను, పొన్న రమేష్, సూరారపు అనిత, దేవి రెడ్డి పద్మ, బీసం మహేష్, తూర్పాటి లక్ష్మి గ్రామస్తులు మాజీ ఎంపిటిసి తవిడ బోయిన భవాని, మద్ది ఉపేందర్ రెడ్డి,గాజుల బుచ్చమ్మ, దాసరి రాములు, పొన్న అంజయ్య, విప్పలపల్లి సతీష్, దాసరి కృష్ణయ్య, గుండు అంజయ్య, చొక్కల నరేష్, జాల నరసింహ, నలమాల బాలకృష్ణ, నిమ్మనగోటి నరసింహ, నిమ్మనగోటి వెంకన్న, ముక్కెర లింగయ్య, తవిడబోయిన రంజిత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ఎంజీయూలో తెలంగాణ విద్యా వారోత్సవాలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 10

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేటి నుండి విద్య వారోత్సవాలను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నేడు మెగా టీచర్ ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు, రెండవ రోజు జాతీయ విద్య ప్రణాళిక 2020 అమలుపై చర్చ కార్యక్రమం, మూడవ రోజు డిగ్రీ టీచర్ల కు సిలబస్ రివ్యూ మరియు కొత్త డిగ్రీ కోర్సులపై ఓరియంటేషన్ కార్యక్రమం, నాల్గవ రోజు బీఈడీ టీచర్లకు సిలబస్ రివ్యూ మరియు మూల్యాంకనంపై ఓరియంటేషన్ కార్యక్రమం, 5వ రోజు ఇంజనీరింగ్ టీచర్లకు కృత్రిమ మేధా వినియోగం ట్రైనింగ్ కార్యక్రమం, ఆరవ రోజు నాన్ టీచింగ్ ఉద్యోగులకు కృత్రిమ మేధ వినియోగంపై ఓరియంటేషన్, ఏడవ రోజు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయ విద్య బోధన మరియు సాంకేతిక వినియోగం, విద్యా విధానం పై సమగ్రమైన చర్చ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భాగస్వాములకు ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# జాబ్ మేళా సక్సెస్

**2600 మంది నిరుద్యోగులు హాజరుజాబ్ మేళాలో పాల్గొన్న 27 కంపెనీల ప్రతినిధులు1500 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**భువనగిరి రూరల్, మే 10 (ప్రభాతవార్త):**

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంయంతో కుంభం ఫౌండేషన్, 1ఎం1బి సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ పాఠశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఆదివారం ఘనవిజయాన్ని సాధించింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ భారీ జాబ్ మేళా జిల్లాలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది యువత పాల్గొనగా, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించడం విశేషంగా మారింది. జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా యువత భారీ సంఖ్యలో జాబ్ మేళాకు తరలివచ్చారు. ఉదయం నుంచే న్యూ డైమెన్షన్ పాఠశాల ప్రాంగణం ఉద్యోగార్థులతో కిటకిటలాడింది. సుమారు 3 వేల మంది నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన 27 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అభ్యర్థుల ప్రతిభను పరీక్షించారు. టెక్నికల్, మార్కెటింగ్, బ్యాంకింగ్, ఐటీ, రిటైల్, సర్వీస్ రంగాలకు సంబంధించిన ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచిన 1500 మంది యువతకు తక్షణమే నియామక పత్రాలు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉద్యోగాలు సాధించిన యువత ఆనందం వ్యక్తం చేయగా, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది యువతకు ఇదే తొలి ఉద్యోగావకాశం కావడంతో కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థల బాధ్యత కూడా అని పేర్కొన్నారు. చదువు పూర్తిచేసుకున్న తర్వాత ఉద్యోగాల కోసం నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ యువతలో ప్రతిభ కొదవలేదని, సరైన అవకాశాలు లభిస్తే వారు అన్ని రంగాల్లో రాణించగలరని నాయకులు పేర్కొన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు సంస్థలు ముందుకు రావాలని సూచించారు. ఉద్యోగాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. జాబ్ మేళా విజయవంతం కావడంలో ప్రత్యేక కృషి చేసిన కీర్తి రెడ్డిని ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కుంభం ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న నోరి, డైరెక్టర్ అభిరామ్, దీపిక వెంకటేష్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అధికారులు, వాలంటీర్లు, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

---

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పర్యవేక్షణ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించి పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానం, ఆధునిక సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా  ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం, భవిష్యత్ కార్యకలాపాల అమలుకు నమూనాగా ఈ పాఠశాలను పరిశీలించినట్లు తెలిపారు. పాఠశాలలో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధిస్తున్న తీరు, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు అందిస్తున్న వాతావరణాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా గమనించారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, క్రీడా మైదానం, ఆధునిక ఫర్నిచర్, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట వస్తువులు, కార్పొరేట్ పాఠశాలల తరహా బోధన విధానం వంటి అంశాలను పరిశీలిస్తూ పాఠశాల నిర్వాహకులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ స్థాయి, కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యా విధానం అవసరమని చెప్పారు. ప్రభుత్వం, ప్రైవేట్ అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లు పనిచేయడం సంతోషకరమన్నారు. మోటకొండూరు మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో ప్రభుత్వ రంగంలోనే మెరుగైన విద్య అందించే దిశగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



---

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**వేగవంతంగా ధాన్యం కాంట్రాక్ట్ చేయాలికొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే మిల్లులకు తరలించాలి**



**అధికారులకు ఆదేశాలు జారి చేసిన అదనపు కలెక్టర్**

**చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం యాదాద్రి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకారెడ్డి  సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిల్వ చేసుకున్న ధాన్యపు రాశులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల తీరుపై సంబంధిత అధికారులతో చర్చించారు. ధాన్యం తూకాలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు మిల్లర్లకు సరిపడా గోదాము సౌకర్యం లేకపోవడంతో ప్రత్యామ్నాయ గోదామును కేటాయించారు. మార్కెట్ యార్డులో ఉన్న 1,80,000 క్వింటాళ్ల సామర్థ్యం కలిగిన గోదాములో ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు వారికి అవకాశం కల్పించారు. కొనుగోళ్ళను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ బి.వీరాబాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బు రాజు గౌడ్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సర్వే నరసింహ, పలువురు మార్కెట్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు  పాల్గొన్నారు

# యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

**నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:**

మండలంలోని ఎక్లాస్‌ఖాన్ పేట తండాలో తుల్జా భవాని పండుగ సందర్భంగా నిర్వహించిన తుల్జా భవాని ప్రీమియర్ లీగ్ ఆదివారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ ,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీను హాజరై క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్స హించారు. ఈ సందర్భంగా బూతుకూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించడం అభినందనీయమని అన్నారు. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని



పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో టోర్నమెంట్లు ఎన్నో నిర్వహించాలని కోరారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించాలన్నారు. సర్పంచ్ దున్న శ్రీను మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. యువత తమ ప్రతిభను క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకురావాలని, భవిష్యత్తులో జిల్లా ,రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఎక్లాస్‌ఖాన్ పేట తండా సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకట రమణ మాట్లాడుతూ, క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ తన ప్రతిభను చాటుకోవాలని సూచించారు. అలాగే, ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామపంచాయతీగా ఏర్పడిన అనంతరం యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి తుల్జా భవాని ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ యువత క్రీడల ద్వారా మంచి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయం లో స్వామి అమ్మవార్ల కు ఘనంగా విశేష సేవలు

**యాదగిరిగుట్ట మే 10 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను, సేవలను, హోమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమా నంగా అలంకరించి స్వామి అమ్మ వార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్త రాలను నిర్వహించారు అనంతరం స్వామి అమ్మవార్ల ను



ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. అలాగే ఉదయం గర్భాలయంలో గరుడ నరసింహ సుదర్శనం లక్ష్మీ తదితర మూలమంత్రాలతో హవనం నిర్వ హించారు.సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరిం చి మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహిం చారు. స్వామి అమ్మవాళ్లను తదిష్టించిన సేవలతో ఆలయ తిరుమాడ వీధులలో మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకట చార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవా చార్యు లు, అధికారులు ఏఈఓ శంకర్ నాయక్, సూపరిండెంట్ సురేందర్ రెడ్డి, సీతారామాచార్యులు, అర్జున్ చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మహాసభను జయప్రదం చేయాలి



**తుర్కపల్లి, మే 10 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజా నాట్యమండలి మూడవ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో కళాకారులను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీని త్యాగ జాను అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా సిల్వేరు దుర్గయ్య మాట్లాడుతూ అర్హులైన కళాకారులకి పెన్షన్ ఇవ్వాలని ఐడెంటి కార్డులను ఇవ్వాలని కళాకారులకు హాస్పటల్లో ఉచిత వైద్యం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఈనెల 20వ తేదీన ఆలేరులో జరిగే మూడో మహాసభ జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల జిల్లా ఉపాధ్యక్షురాలు ఇంజా హేమలత శ్రీనివాస్, శ్యాగ మల్లేశం, గడిపే సత్యనారాయణ, శ్యాగ బాలరాజు, లింగయ్య ,శ్యామల, గడిపే వంశీ, గడిపే కృష్ణ ,గడిపే పోచమ్మ, పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మునగాల ,మే 10, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని నరసింహుల గూడెం హైస్కూల్లో 2005 2006 పదోతరగతి అభ్యసించిన విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను నమ్మరు వేసుకుంటూ కబుర్లతో ఆహ్లాదకర వాతావరణంలో గడిపారు. ఇప్పుడు ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న విధులను చర్చించుకున్నారు. గురువులు బోధించిన విధానం నేడు తాము వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉన్నట్లు గుర్తు చేశారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ హరిబాబు



**యాదగిరిగుట్ట మే 10 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట ఆటో డ్రైవర్లు నిజాయితీ మారుపేరుగా ఉన్నారని ఈ సంఘటన చాటుతోంది. హైదరాబాద్‌కు చెందిన సత్యశ్రీ అనే భక్తురాలు ఆటోలో కొండపైకి వెళ్తుండగా, ఆమె మెడలో నుంచి జారి పడిపోయింది. సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఆటోలో జారిపడిపోయింది. దానిని గమనించిన ఆటో డ్రైవర్ హరిబాబు, వెంటనే ఎస్.పి.ఎఫ్ (లీశినీ) కంట్రోల్ రూమ్ ను ఆశ్రయించారు. అధికారుల ద్వారా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ లో అనౌన్స్మెంట్ చేయించి, బాధితురాలిని గుర్తించారు. అనంతరం ఆలయ ఈఓ భవాని శంకర్, ఎస్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు సమక్షంలో ఆ బంగారు గొలుసును బాధితురాలికి అందజేశారు. హరిబాబు ప్రదర్శించిన అసాధారణ నిజాయితీని ఆలయ ఈఓ అధికారులు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ స్వాములు.

**.. రాజాపేట మే 10, ప్రభాతవా**

రాజపేట పట్టణ కేంద్రంలో హనుమాన్ మాలధారణ స్వాములు ఆదివారం ఇరుముడి తో మాలవిరమణ కు బయలు దేరారు. 70 మంది స్వాములు, ఈకార్యక్రమంలొ పాల్గొన్నారు. నియమ నిష్ఠలతో పూజలు చేసి, ఇరుముడితో స్వాములు కొందరు కాలినడకన కొండగట్టుకు బయలుదేరారు, మఠం వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఇరుముడి కట్టుకొని ప్రధాన వీధుల గుండా, శ్రీరామ జయరామ జయజయరామ అని స్మరణ చేస్తూ, అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గరకు వచ్చి, ఆలయంలో ప్రదక్షణలు చేసి అక్కడినుండి హనుమాన్ స్వాములు కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు.